శ్రీ రస్తు.

శ్రీమదుమామహేశ్వరాభ్యాంనమః.

నానావిధ ప్రతిబంధక నివృత్తిపూర్వకముగ
సత్సంతానప్రదంబై శ్రీపరమేశ్వరునిచే పార్వతీదేవికి
ఉపదేశింపఁబడినదై యుండు

సంతానదీపికా.

అను నీగ్రంథము,

శాత్తనూరు - విశ్వనాథశాస్త్రులుగారిచే
పరిష్కరింపఁబడి,

ఈపుస్తకముయొక్క స్వాతంత్ర్యమువహించిన
బ్రా॥ వరదయ్యగారి అనుమతిచే,

తి - స్వామినాథ శాస్త్రులవారి

శాస్త్రసంజీవినీ ముద్రాక్షరశాలయందు
సంతానకాములకు అత్యంతోపయోగ[illegible]
టి. సుబ్రహ్మణ్య శాస్త్రులచే
ముద్రించి ప్రచురింపఁబడియె.

చెన్నపట్టణము.

1914.


ஸந்தாநதீபிகை.

శ్రీరస్తు.

శ్రీగణాధిపతయే నమః.

సంతానదీపికాగ్రంథస్థ విషయసూచికా.

విషయసూచికా సంపూర్ణా.



ఆంధ్రతాత్పర్యసహిత

సంతానదీపికాయాం

ప్రథమాధ్యాయ ప్రారంభః.

పరమేశ్వరంప్రతి పార్వతీప్రశ్నః.

కైలాసశిఖరేరమ్యే నానాధాతుపరిష్కృతే । విచిత్రనవరత్నాభేశుభసింహాసనేస్థితమ్ ॥ ౧ ॥ ఇంద్రాదిలోకపాలైశ్చ పూజితం భువనేశ్వరమ్ । బ్రహ్మర్షిభిస్స్తుతంశాంతం బ్రహ్మవిష్ణ్వాది సేవితమ్॥ ౨॥ మన్మథధ్వంసినంరుద్రం రతిదేవ్యైవరప్రదమ్ । ప్రసన్నవదనందేవం నత్వాస్తుత్వాథపార్వతీ । 3 ॥ కించిన్నమ్రముఖీభూత్వా స్థితాసాలజ్జయాతదా॥ *

తాత్పర్యము. బహువిధ రక్తపీతగైరికాది ధాతువులచేత అలంకృతమైన విచిత్రనవరత్నముల కాంతిగలిగి రమణీయమైయుండు కైలాసపర్వతశిఖరమునందు శుభకరమైన సింహాసనమున గూర్చుండి ఇంద్రాది లోకపాలకులచే పూజింపబడుచును బ్రహ్మర్షులచే స్తుతింపబడుచును బ్రహ్మవిష్ణు మొదలగువారిచే సేవింపబడుచు మన్మథధ్వంసియై రతీదేవికి వరప్రదుడైన ప్రసన్నవదనుడై యుండు పరమశివుని పార్వతీదేవి నమస్కరించి నానావిధస్తోత్రములచే స్తుతించి లజ్జచే నమ్రముఖము కలదై ప్రాణనాథుని సమీపమందు నిలిచియుండెను. *

ఏవంభూతాం స్వకాంతాంతాం సభయాంప్రష్టుముద్యతామ్॥ ౪॥
ఆహ: గిరిజాంశస్తాం పార్వతీం పరమేశ్వరః ।

తా. ఈప్రకారముగా అతిఖిన్నురాలై ప్రశ్నచేయుటకు నుద్యుక్తురాలై సభలో తనసమీపమునందు నిలిచియున్న ప్రియురాలైన పార్వతినిగూర్చి పరమేశ్వరుం డిట్లనియె.

ఏహికల్యాణిగిరిజే కీదృశం తే మనోవ్యథా॥ ౫॥
ఇతిశ్రుత్వాస్వపత్యుస్సావాచంహృద్యాం శుభాన్వితామ్।
అంకాదుత్థాయశంభోస్తు నత్వాభక్తివినమ్రధీః॥ ౬॥
పునఃప్రపచ్ఛభర్తారం పార్వతీ పరమేశ్వరమ్।

తా. ఓగిరిరాజపుత్రికవై శుభప్రదరాలైయుండు పార్వతీ! నీవిట్లుచింతించుటకు నిమిత్తమేమనియడుగ, రమణీయమై శుభకరమైయుండు ప్రాణనాథుని వాక్యము నాకర్ణించి మరియును నమస్కరించి స్తోత్రముచేసి భక్తివినయములతోఁగూడినదై పార్వతి పరమేశ్వరునినడుగదొడఁగెను.

నమేపుత్రసుఖంకించిన్న మే స్తి మనసోముదమ్॥ ౭॥
కేనదోషేణమేశంభో గర్భస్స్రావం వదస్వభో।

తా. ఓయి సుఖప్రదుఁడైన ప్రియుండా! నాకు పుత్రసుఖము స్వల్పములేక మనసుకు హర్షములేక గర్భము దిగఁబోవుటకుఁ గారణమైన పాపమేది యానతిమ్మనెను.

గిరిజాయావచశ్శ్రుత్వా ఖిన్నాయా శ్శంభురాదరాత్॥ ౮॥
ఆరోప్యాంకే నిజాంభార్యాం పత్నీం ప్రోవాచశంకరః।

తా. ఖిన్నురాలైయుండు పార్వతివచనము నాదరముచేఁ నాకర్ణించి తన దొడమీదఁ గూర్చుండఁబెట్టుకొని పరమేశ్వరుఁడు జెప్పఁ దొడఁగె.

స్త్రీపురుషదోష ప్రతిపాదకమ్.

శ్రుణుత్వంగిరిజేతాతాహి దోషాః షట్సప్తసంజ్ఞకాః॥ ౯॥
ప్రాణినాంచైవసర్వేషాం మంగనానాం విశేషతః।

తా. ఓపార్వతీ వినుము. ముందునేఁ జెప్పఁబోయెడు ప్రసిద్ధములైన పదుమూడు దోషములు లోకములయందుండు ప్రాణివర్గములలో స్త్రీపురుషులకు సామాన్యముగ నుండును?

స్త్రీణాంచైవానపత్యత్వం దత్తపుత్రాది సంభవః ॥ ౧౦॥
స్రావస్సంతతినాశశ్చ మృతపుత్రత్వ మేవచ ।
గర్భచ్ఛిన్నంచ క్రిమికోపశ్చ రక్తస్రావ స్తథైవచ ॥ ౧౧॥
భూతగ్రాసో రతేర్భిన్నం శుష్కతోయత్వమేవచ ।
పరివేష స్తథాజ్ఞేయ ఏతేదోషాస్త్రయోదశ ॥ ౧౨॥

తా. స్త్రీలకుఁ గలిగియుండెడు దోషము లెవ్వియనిన, సంతాన హీనమగుట, దత్తపుత్రాది పరిగ్రహము, గర్భస్రావము, సంతాననాశము, మృతప్రసవము, గర్భశోషణము, క్రిమికోపము, రక్తస్రావము, భూతగ్రాసము, రతిభిన్నము, శుష్కతోయము, పరివేషము అని పదుమూఁడు తెరంబులుగా నుండును.

స్త్రీపురుషదోషాః.

నరాణాం చాల్పపుత్రత్వం బహుపుత్రత్వమేవచ ।
ఏకపుత్రత్వమేకాయాం పత్న్యామేకసుతాతథా ॥ ౧౩॥
స్త్రీప్రసూతిత్వమేవాథ పుంప్రసూతిత్వమేవచ ।
అన్యక్షేత్రోద్భవంచాన్య బీజాత్పుత్ర సముద్భవః ॥ ౧౪॥
ఏవమష్టవిధంప్రోక్తం పుత్రోత్పత్తేస్తుకారణమ్ ।

తా. పురుషులకు అల్పపుత్రత్వము, బహుపుత్రత్వము, ఒకభార్య కొకఁడేజనించుట, ఒకభార్యకు ఒకస్త్రీజనించుట, స్త్రీసంతతియే కలుగుట, పురుషసంతతియే కలుగుట, అన్యస్త్రీయందు సంతానమగుట, అన్యబీజమువలన సంతతి వృద్ధియనిన సంతానకారణము లెనిమిదివిధములై యుండును.

పుణ్యంపాపంపూర్వభవే యత్కృతం జ్ఞానతోపివా ॥ ౧౫॥
అజ్ఞానతోవాప్యేత త్తే సముపస్థితమద్యవై ।
కృతంపుణ్యంచభోక్తవ్యం తద్వదేవా శుభంకృతమ్ ॥ ౧౬॥
ఇతఃపరంమహాభాగే మాకృథా స్త్వంమనోవ్యథామ్ ।

తా. పూర్వజన్మమందు జ్ఞానముచేతనో, అజ్ఞానముచేతనో చేసిన పాపము నీకిపుడు సంభవించియుండును. అట్టిజన్మాంతరీయపుణ్యపాప

ములననశ్యమనుభవింపవలయుఁగావున నీ మనోవ్యథ జెందక వుండు మని పరమేశ్వరుఁడు పార్వతికి బోధించెను.

ఇతి సంతానదీపికాయాం ప్రథమోధ్యాయః.



అథ ద్వితీయాధ్యాయ ప్రారంభః.

సంతానదీపికావిషయః.

శంకరస్యవచశ్శ్రుత్వా ప్రసన్నా పార్వతీతథా!
దోషాంత్రయోదశవిధాన్ విస్తరాద్వక్తుమర్హసి॥ ౧॥
ఇతిశంభుంపునస్తుత్వా తస్థౌశంభు సమీపతః।
శ్రోతుకామాప్రియంశాంతం పుత్రార్థినం మేనకాత్మజా॥ ౨॥

తా. ఈలాగున పరమేశ్వరుని వచనము నాకర్ణించి ప్రసన్నురాలైన పార్వతి సంక్షేపముగాఁజెప్పిన పదుమూడు దోషములను వివరించి విస్తారముగ జెప్పవలయునని మరల శంకరునిస్తుతించి పుత్రార్థినివిన నపేక్షకలదై పరమేశ్వరుని సమీపమునందు నిలిచియుండెను.

ఇతిదేవ్యావచశ్శ్రుత్వా శంకరో లోకశంకరః।
శ్రుణుదేవిప్రవక్ష్యామి సర్వకామ హితాయ తే॥ ౩॥
సంతానదీపికాశాస్త్రం గుహ్యాద్గుహ్యతరంశుభమ్।
నప్రకాశ్యంసదాదేవి దేవతానాం సుదుర్లభమ్॥ ౪॥

తా. ఇవ్విధంబున సర్వలోక సుఖప్రదుఁడైన శంకరుఁడు మేనకాపుత్రియైన దేవివచనము నాకర్ణించి దేవి వినుము. నీకిష్టార్థముకొఱకై అత్యంతగోప్యమైన దేవతలకుఁ దుర్లభమైయుండు సంతానదీపికను జెప్పుచున్నాను. దానిని ప్రకటపరచకమని మఱియు నిట్లనియె.

దోషత్రయస్య ప్రాయశ్చిత్తాభావకథనమ్.

దోషత్రయస్యనాస్త్యేవ ప్రాయశ్చిత్తంనగాత్మజే।
నర్యాణాంచానపత్యత్వం దత్తపుత్రాది సంభవ॥ ౫॥
తద్వత్సంతతినాశత్వం త్రయాణాం నాస్తినిష్కృతిః।

తా. ఓ పర్వతరాజపుత్రీ! వినుము. లోకమునందు జనులకు కలు

ంచెడు సంతతి రాహిత్యము, దత్తపుత్రత్వము, సంతానవాశమను మూడుదోషములకు ప్రాయశ్చిత్తమును పాపపరిహారోపాయము లేదు.

జన్మకాలేమనుష్యాణాం యస్మిన్ భావేశుభాస్థితాః॥
శుభప్రదాగ్రహాస్సర్వే పాపాః పాపఫలప్రదాః ।

తా. మనుష్యుల జన్మకాలమున యేభావమున శుభగ్రహము లుందురో ఆభావమునకు శుభప్రదులగుదురు. యేస్థానమున పాపగ్రహము లుందురో ఆభావమునకు హానికలుగ చేయుదురు.

సూర్యాదిగ్రహాణామీశ్వరాంశాదికథనం.

అహంసూర్యోనిశానాథ స్త్వంమాహేయోగుహస్స్మృతః॥ ౭॥
నారాయణోబుధశ్చైవ పద్మజోగురురుచ్యతే ।
శుక్రశ్శచీపతిశ్చైవ యమస్సూర్యాత్మజస్తథా॥ ౮॥
రాహుర్భూతశ్చిత్రగుప్తః కాలః కేతుస్సు నవగ్రహాః ।

తా. గ్రహములనగా యెవరనిన, నేనేసూర్యుడనియు, నీవు చంద్రుడనియు, కుమారస్వామి అంగారకుడనియు, విష్ణు బుధుడనియు, బ్రహ్మ బృహస్పతియనియు, శచీభర్తయైన ఇంద్రుడు శుక్రుడనియు, యముడు సూర్యపుత్రుడైన శనియనియు, చిత్రగుప్తుడు రాహువనియు, కాలుడు కేతుడనియును జెప్పంబడుదురు. వీర లేనవగ్రహములనబడుదురు.

దేవతాగ్రహరూపేణ చరాస్సర్వత్రరాశిషు॥ ౯॥
ప్రాక్కృవేచార్జితంపుణ్యం పాపంనృణాం ప్రదర్శకాః ।

తా. ముందుజెప్పిన శంభు పార్వతిమొదలగు దేవతలు సూర్యాది నవగ్రహరూపమున మేషాది పండ్రెండు రాసులయందు సంచరించువారై పూర్వజన్మమున సంపాదింపబడిన పాపపుణ్యములను జనులకు తెలియచేయుదురు.

దైవజ్ఞనిందాయాం దోషః.

తస్మాద్దైవజ్ఞమూలాచ్చ రాశీనాం శృణుయాత్ఫలమ్॥ ౧౦॥
దైవజ్ఞందేవవత్పశ్యే న్నానమన్యేన కర్హిచిత్ ।
హంతిశ్రేయాంసిసర్వాణి దైవజ్ఞస్యావమాననాత్॥ ౧౧॥

తా. కావున దైవజ్ఞుడనగా జోస్యుని ముఖమువలన రాసులఫలమ

భవిసవలయును. ఒకానొకప్పుడు దైవజ్ఞునకవమానము నాచరింపఁగూడదు. దైవజ్ఞునకవమానముచేయుటవలన సర్వశుభములునాశమగును.

దైవజ్ఞప్రశంసా.

యథాప్రకాశయేద్దీప స్సమీపస్థ ఘటాదికమ్ ।
తథాప్రకాశయేల్లగ్నా ద్దైవజ్ఞో భావికంఫలమ్॥ ౧౪॥

తా. దీపము, సమీపమందుండు ఘటాది పదార్థములను ప్రకాశింపఁజేయునటుల దైవజ్ఞుండు లగ్నమువలన ముందు నడవఁబోవు ఫలములను ప్రకటింపఁజేయును.

శాస్త్రోక్తమార్గేణచ సాధుబుద్ధ్యా ప్రాగ్జన్మసంపాదితపాపసంఘాన్ ।
విహాన్తుకామస్యసులభ్యమేత త్ఫలంలభేత్తస్య సుపుత్రసంతతిః॥౧౫॥

తా. ఆస్తిక్యబుద్ధిచేత శాస్త్రోక్తమార్గమున పూర్వజన్మార్జితపాపసంఘములను నాశముచేయ నిచ్ఛయించు నరునకు సత్ఫలప్రాప్తియు సత్సంతానలాభము సులభముగా గలుగును.

బహుపుత్రయోగాః.

సుతభవనేభృగుజీవసౌమ్యానాద్దైర్బలసహితైరవలోకితేయుతేవా।
బహుసుతజననంవదంతిసంతస్సుతభవనేశబలేనచింత్యమేతత్ ॥

తా. పుత్రస్థానమనగా పంచమము శుక్రబృహస్పతిబుధులు, నాథుడనగా పంచమస్థానాధిపతి వీర్లతోఁగూడినదై అథవాచూడంబడినదైయుండినయెడల బహుమంది పుత్రులుగలుగుదురని సత్పురుషులుచెప్పుదురు. పుత్రస్థానాధిపతిబలముచేతను ఈసంతానవిషయము చింతింపవలయును.

సంతానయోగః.

సుతభేశే బలసహితే హోరాధిపసంయుతేథవాదృష్టే।
సుతభేపాపవిముక్తే సంతతిలాభో వినిర్దేశ్యః॥ ౧౬॥

తా. పుత్రస్థానాధిపతి బలయుక్తుడై లగ్నాధిపతితోఁ జేరిగాని అథవా చూడబడుచును పుత్రస్థానము పాపగ్రహసంబంధములేనిదై యుండినయెడల సంతానలాభమగునని చెప్పవలయును.

పుత్రస్థానంగతేభౌమే మేషసింహాళిమీనగే ।
జీవదృష్టియుతేవాపి పుత్రావాప్తిం వినిర్దిశేత్ ॥ ౧౬॥

తా. మేష సింహ వృశ్చికమీనములలో నొకరాశి పుత్రస్థానమై అందు కుజుడు గురునితో చేరిగాని, అథవా చూచినగానియున్న యెడల పుత్రలాభము గలుగును.

గ్రహాణాంస్థితిభేదా త్పుత్రభేదయోగాః.

సుతభే శుభమధ్యస్థే శుభదృష్టి యుతేథవా ।
సుతభేశయుతేవాపి పుత్రావాప్తిం వినిర్దిశేత్ ॥ ౧౭॥

తా. పుత్రస్థానము శుభగ్రహమధ్యమందుండి శుభగ్రహదృష్టితో గూడినదిగాని అథవా పుత్రస్థానాధిపతితో చేరియుండినగాని పుత్రలాభము గలుగునని చెప్పవలెను.

జీవేశేబలసంయుక్తే పుత్రస్థే సప్తమస్థదా ।
లగ్నేపాపైరదృష్టేపి సంతానాప్తిం వినిర్దిశేత్ ॥ ౧౮॥

తా. లగ్నాధిపతిబలిష్ఠుడై పుత్రస్థానమునందుగాని సప్తమమందుగాని వుండి లగ్నము పాపగ్రహములచే జూడబడకయుండినయెడల పుత్రలాభమగు ననవలయును.

సుతేశేబలసంయుక్తే శుభమధ్యగతేథవా ।
శుభదృష్టియుతేవాపి సుతానాప్తిం వినిర్దిశేత్ ॥ ౧౯॥

తా. పుత్రస్థానాధిపతి బలయుక్తుడైనను, శుభగ్రహమధ్యమందుండినను నాశుభగ్రహదృష్టియుతుడైన సంతానలాభము గలుగును.

సుతనాథజీవకుజభాస్కరేషువా పురుషాంశరాశిషుగతే
షుకుత్రచిత్ । మునయోవదంతి బహుపుత్రతాం తథా
సుతనాథవీర్యవశతస్సుపుత్రతామ్॥ ౨౦॥

తా. సూర్యుడు గురుడు కుజుడు వీరలు పుత్రస్థానాధిపతులై పురుషగ్రహరాసులయందైనను పురుషగ్రహాంశములయందైనను వుండిన నెడల బహుమంది పుత్రులు గలుగుదురని మునులు చెప్పుదురు. పుత్ర
[illegible] గలుగుదురు.

పుత్రికాంతరేణ బహుపుత్రియోగాః.

పరమోచ్చగతేసుతాధినాథే సుతరాశౌ శుభఖేచరేణ
దృష్టే । సుతఖేత్వశుభైరదృష్టయుక్తైబహుపుత్రాః
ప్రవదంతిబుద్ధిమంతః॥ ౨౧॥

తా. పుత్రస్థానాధిపతి పరమోచ్చస్థానమందుండి పుత్రస్థానము శుభగ్రహయుతమై పాపగ్రహసంబంధదృష్టిరహితమైయుండినయెడల బహుపుత్రులు గలుగుదురని బుద్ధిమంతులు చెప్పుదురు.

పుత్రపౌత్రాదియోగాః.

సుతేశేరంధ్రిఃఫారి భావాదన్యత్ర సంస్థితే ।
బలయుక్తేశుభైర్దృష్టే పుత్రపౌత్రాన్వినిర్దిశేత్ ॥ ౨౨॥

తా. పుత్రస్థానాధిపతి ౬-౮-౧౨, వ్యతిరిక్తస్థానములయందు బలిష్ఠుడై శుభగ్రహదృష్టియుతుడై యుండిన పుత్రపౌత్రులు జనించుదురని చెప్పవలయును.

ఇతి సంతానదీపికాయాం - ద్వితీయోధ్యాయః.

అథ తృతీయాధ్యాయ ప్రారంభః.

పుత్రీపుత్రసంఖ్యా ప్రతిపాదకకథనమ్.

అథాతస్సంప్రవక్ష్యామి పుత్రయోగాన్ శివేతవ ।
శ్రుణుష్వానన్యమనసా పుత్రం ప్రాప్స్యసిహేప్రియే॥ ౧॥

తా. ఓప్రియురాలైన పార్వతీ! ఇకను పుత్రయోగములం జెప్పెద, సావధానచిత్తముతోవినుము. సుపుత్రుని బొందెదవని శివుండిట్లనియె.

దశపుత్రయోగాః.

సుతేశేపరమోచ్చస్థే కారకేస్వోచ్చరాశిగే ।
వర్గోత్తమగతేజీవే దశసంఖ్యాకసూనవః॥ ౨॥

తా. పుత్రస్థానాధిపతి పరమోచ్చమందుండి పుత్రయోగ కారకుడు స్వోచ్చమందుండి వర్గోత్తమాంశమునుగాని పొందియుండినయెడల పదిమందిపుత్రులు గలుగుదురు.

షోడశపుత్రయోగః.

పుత్రస్థానంగతే శుక్రే స్వక్షేత్రే బలసంయుతే ।
జీవదృష్టియుతే చైవ సూనవష్షోడశస్మృతాః ॥ ౩॥

తా. తులా వృషభలలో నొకటి పుత్రస్థానమై అందు బృహస్పతి దృష్టితోకూడిన శుక్రుడుండగా పదహారుమంది పుత్రులుద్భవించుదురు.

ఏకాదశపుత్రయోగః.

సుతస్థానంగతే సూర్యే కర్మరాశౌ గురౌ స్థితే ।
భాగ్యేశే లాభరాశిస్థే పుత్రైకాదశ భాగ్భవేత్ ॥ ౪॥

తా. పుత్రస్థానమున సూర్యుడు, దశమమందు బృహస్పతి, నవమాధిపతి లాభమందుండినయెడల పదకొండుమందిపుత్రులుదయింతురు.

నవసంఖ్యాకపుత్రయోగః.

పరమోచ్చగతే జీవే ధనేశే రాహుసంయుతే ।
భాగ్యేశే భాగ్యరాశిస్థే నవసంఖ్యాకసూనవః ॥ ౫॥

తా. బృహస్పతి పరమోచ్చభాగమందును, ద్వితీయస్థానాధిపతి రాహుతోడను, భాగ్యస్థానాధిపతి భాగ్యమందును వున్నయెడల తొమ్మిదిమంది కుమారులు ఉద్భవించుదురు.

అష్టపుత్రయోగః.

పుత్రాద్భాగ్యంగతే జీవే సుతేశే బలసంయుతే ।
భాగ్యేశే కర్మరాశిస్థే వసుసంఖ్యాకసూనవః ॥ ౬॥

తా. పుత్రనవస్థానమునను నవమందు బృహస్పతియును, పుత్రస్థానాధిపతి బలిష్ఠుడుగాను, దశమాధిపతి దశమస్థానమందును వున్నయెడల యెనిమిదిమందిపుత్రులు గలుగుదురు.

సప్తపుత్రయోగః.

పంచమాత్పంచమం మందే సుతేస్థే తదధీశ్వరే ।
మానవస్సప్తసంఖ్యాస్స్యు ద్విగర్భేయమళోభవేత్ ॥ ౭॥

తా. పంచమమునకు పంచమమందుశనియును, అపుత్రాత్పుత్రస్థానా

ధిపతి పుత్రస్థానమందున్న యెడల యేడుగురుపుత్రులుద్భవియింతురు. రెండవగర్భమున యమళులుద్భవింతురు.

షట్పుత్రషట్పుత్రీయోగః.

పిత్రేశే పంచమస్థానే సుతస్థే పంచమాధిపే ।
షట్సంఖ్యాసూనవః ప్రోక్తా ఏతేషాం స్త్రీప్రజాసమా ॥ ౮ ॥

తా. నవమస్థానాధిపతి పంచమమందును, పంచమాధిపతి పంచమమందును వున్న యెడల ఆరుమందికుమారులు జనించుదురు. ఈసంఖ్యతోసమానముగా స్త్రీసంతానము గలుఁగును.

పంచసుతయోగః.

లగ్నాత్పంచమగే జీవే జీవాత్పంచమగే శనౌ ।
కామేశే సుతభావస్థే పంచసంఖ్యాకసూనవః ॥ ౯ ॥

తా. లగ్నమునకు పంచమున బృహస్పతియును, బృహస్పతికి పంచమమున శనియును సప్తమాధిపతి పంచమమందున వున్న యెడల ఐదుమంది కుమారులు గలుగుదురు.

చతుఃపుత్రయోగః.

సుతేశే పంచమస్థానే భాగ్యేశే వేశ్మసంయుతే ।
గురుణాసంయుతే తత్ర చతుస్సంఖ్యాకసూనవః ॥ ౧౦ ॥

తా. పుత్రస్థానాధిపతిపంచమమందును, భాగ్యాధిపతినవమమందును ఆనవమమునందు బృహస్పతియువుండిన నలుగురుపుత్రులుజనించుదురు.

త్రిపుత్రయోగః.

పుత్రేశే సంయుతేవిత్తే విత్తేశే ధర్మసంస్థితే ।
ధర్మేశే లాభసంయుక్తే పుత్రత్రయముదీరయేత్ ॥ ౧౧ ॥

తా. పంచమాధిపతిద్వితీయమందును,ద్వితీయాధిపతినవమమందును నవమాధిపతి ఏకాదశమునందునువున్న యెడల ముగ్గురుపుత్రులగుదురు.

ద్విపుత్రయోగః.

చంద్రాత్పంచమగే జీవే జీవాత్పంచమగే శనౌ ।

మందాత్పంచమగే రాహు పుత్రద్వయ ముదీరయేత్ ॥ ౧౨ ॥

తా. చంద్రునికి పంచమమున బృహస్పతియును, బృహస్పతికి పంచమమున శనియును, శనికి పంచమమున రాహు వున్న యెడల ఇద్దరు కుమారులు జనింతురు.

ఏకపుత్రయోగః.

పుత్రాత్పుత్రగతే జీవే జీవాత్పుత్రగతే రవౌ ।
సూర్యాత్కామగతే భౌమే పుత్రమేకం వినిర్దిశేత్ ॥ ౧౩ ॥

తా. పంచమమునకు పంచమమున బృహస్పతియును, బృహస్పతికి పంచమమున సూర్యుఁడును, సూర్యునికి సప్తమమున కుజుఁడు వుండిన యెడల ఒకపుత్రుఁడు గలుగును.

స్త్రీసంతానాధికయోగః.

లగ్నాత్పుత్రగతే చంద్రే చంద్రాత్పంచమగే సితే ।
సితాత్పంచమగే సౌమ్యే స్త్రీప్రజా బహుళం భవేత్ ॥ ౧౪ ॥

తా. లగ్నమునకు పంచమమునందు చంద్రుఁడును, చంద్రునికి పంచమమున శుక్రుఁడును, శుక్రునికి పంచమమున బుధుఁడును వున్న యెడల స్త్రీసంతానము లధికమగును.

షట్పంచాష్టసంఖ్యాకపుత్రీయోగః.

సుతేశశశిశుక్రేషు స్త్రీరాశ్యంశగతేషు చ ।
తదైవ కన్యకాలాభః పంచషష్టాష్టసంఖ్యయా ॥ ౧౫ ॥

తా. పుత్రస్థానాధిపతి చంద్రశుక్రులును స్త్రీరాసులందుగాని, స్త్రీగ్రహనవాంశములనుగాని పొందియున్న యెడల, ఐదు, ఆరు, ఎనిమిది కన్యకలుదయింతురు.

పంచపుత్రీజననాత్పరం పుత్రోత్పత్తియోగః.

స్త్రీరాశ్యంశగతే జీవే సుతేశేన యుతేక్షితే ।
కన్యకాజననాత్పంచ పుత్రోత్పత్తిం వినిర్దిశేత్ ॥ ౧౬ ॥

తా. బృహస్పతియు స్త్రీరాశ్యంశములయందుండి పుత్రస్థానాధిపతితో

మందుండి శనిచేజూడబడుచున్నయెడల శూద్రబీజమువలనఁ బుత్రోత్పత్తియగును.

పుత్రేశే నీచరాశిస్థే కారకే కుంభరాశిగే ।
నవమే రాహుసంయుక్తే శూద్రబీజాత్సుతోద్భవః ॥ ౨౬ ॥

తా. పుత్రస్థానాధిపతి నీచరాశియందుండి పుత్రయోగకారకుఁడు కుంభరాశియందుండి, నవమమందు రాహువున్నయెడల శూద్రబీజము వలన బుత్రోత్పత్తియగును.

పుష్పిణ్యాంపుత్రోత్పత్తియోగః.

నీచరాశిగతే సూర్యే సూర్యాత్పంచమగే గురౌ ।
చంద్రాత్పంచమగే రాహౌ పుష్పిణ్యాంజాయతే సుతః ॥ ౨౭ ॥

తా. సూర్యుఁడు నీచరాశియందును, సూర్యునికి పంచమమందు బృహస్పతియును, చంద్రునికి పంచమమున రాహువున్నయెడల రజస్వల స్త్రీయందుపుత్రోత్పత్తియగును.

నీచాత్పుత్రజననయోగః.

పుత్రస్థానాధిపే జీవే నీచేనసహితే సుతే ।
వణిక్స్థితేనసూర్యేణ దృష్టేనీచాత్సుతోద్భవః ॥ ౨౮ ॥

తా. బృహస్పతి పుత్రస్థానాధిపతియై యుండగా, ఆపుత్రస్థానమున నీచగ్రహముండి దశమమందుండు సూర్యునిచేఁ జూడంబడుచున్నయెడల నీచునివలన పుత్రోత్పత్తియగును.

ప్రకారాంతరేణ నీచాత్పుత్రప్రాప్తియోగః.

అళిస్థితేవిధౌయస్య సుతే కేతుయుతేథవా ।
శుభదృష్టివిహీనేచ నీచబీజాత్సుతోద్భవః ॥ ౨౯ ॥

తా. చంద్రుఁడు వృశ్చికమందుండి పుత్రస్థానమున కేతువుండి శుభగ్రహముచేఁజూడబడకున్నయెడల నీచబీజమువలన పుత్రజననమగును.

పుష్పిణ్యామన్యబీజాత్పుత్రోత్పత్తియోగః.

లగ్నరాశిస్థితేభానౌ భాగ్యేధిప సమన్వితే ।
కారకేవ్యయరాశిస్థే పుష్పిణ్యామన్యబీజః ॥ 3౦ ॥

తా. కుజుడు నవమాధిపతితోఁ జేరి లగ్నమందుండి పుత్రకారక శారకుడు ద్వాదశమందుండఁగా రజస్వలా స్త్రీయందు అన్యబీజమువలన పుత్రోత్పత్తియగును.

ఇత్యుక్తందేవిపుత్రాదేః పరమం లక్షణంరహః।
గోప్యంత్వయాతుతచ్ఛ్రుత్వా సుతప్రాప్తిర్భవిష్యతి॥ ౩౧॥

ఇత్యుమామహేశ్వరసంవాదే సంతానదీపికాయాం
తృతీయోఽధ్యాయః.

తా. ఓపార్వతీ యివ్విధంబున పుత్రీపుత్రులుఁగలిగెడి తెలంగెరుంగెడి రహస్యలక్షణములుఁ జెప్పఁబడినవి. నీకును సుపుత్రలాభమగునని పరమేశ్వరుఁడానతిచ్చెను.

ఈలాగున ఉమామహేశ్వర సంవాదరూపమైన సంతానదీపిక
యందు బుత్రీపుత్రసంఖ్యాప్రతిపాదకమైన మూడవ
అధ్యాయము సమాప్తము.

శ్రీగురుభ్యోనమః.

చతుర్థాధ్యాయ ప్రారంభః.

దత్తపుత్రాదియోగప్రతిపాదకమ్.

అతఃపరంప్రవక్ష్యామి దత్తపుత్రాదిలక్షణమ్।
శ్రుణుధ్వంశ్రద్ధయాదేవి త్వం సుతంప్రాప్స్యసిధ్రువమ్॥ ౧॥

తా. ఓపార్వతీ! ఇకను దత్తపుత్రాది యోగములఁజెప్పెద, ఆస్తిక్యబుద్ధిచే వినుము. నీకుం బుత్రలాభమగునని పరమేశ్వరుం డిట్లనియె.

పుత్రస్థానేబుధక్షేత్రే మందక్షేత్రేథవాభవేత్।
మందమాందియుతేదృష్టే తదాదత్తాదయస్సుతాః॥ ౨॥

తా. పంచమస్థానము బుధక్షేత్రముగాని, శనిక్షేత్రముగాని, అయ్యు అందుశనిగుళికలువుండినను, అథవా జూచినను, అప్పుడు దత్తాదులే పుత్రులు. అనగా ఔరసులులేరనుట.

భంగ్యంతరేణ దత్తపుత్రయోగః.

సంపూర్ణబలసంయుక్తః పుత్రస్థానగతశ్శుభః ।
అదృష్టః పుత్రనాథేన తదాదత్తాదయస్స్మృతాః ॥ ౩ ॥

తా. పంచమస్థానమందు సంపూర్ణ బలయుక్తుఁడైన శుభగ్రహముండి పుత్రస్థానాధిపతిచేఁ జూడఁబడకున్నను దత్తాదులేఁబుత్రులు.

మృతపుత్రయోగః.

మృగమత్స్యగతేజీవే పుత్రస్థానాధిపేవ్యయే ।
కర్కిసంస్థేబుధేయస్య తస్యపుత్రోమృతోభవేత్ ॥ ౪ ॥

తా. మకరమునందుగాని, మీనమునందుగాని బృహస్పతియుండి, ద్వాదశమునందు పంచమస్థానాధిపతియుండి, కర్కాటకమునందు బుధుఁడుండిన ఆజాతకునికిఁ బుత్రుఁడు మృతుఁడగును.

పునఃప్రకారాంతరేణ దత్తపుత్రయోగః.

మేషాత్పంచమగేమందే సూర్యేషష్ఠాష్టమవ్యయే ।
కారకేబలహీనేచ దత్తిపుత్రోభవేద్ధ్రువమ్ ॥ ౫ ॥

తా. మేషమునకు పంచమమున శనియుండి షష్ఠాష్టమద్వాదశములలో నెక్కడనైన సూర్యుఁడుండి పుత్రయోగకారకుఁడు బలహీనుఁడై యుండినయెడల ఆజాతకునికి దత్తుడేపుత్రుఁడగునని నిశ్చయము.

వృషాత్పంచమగేసౌమ్యే కామేచంద్రేవ్యయేగురౌ ।
ధర్మాధిపేవ్యయేసీచే దత్తపుత్రో భవిష్యతి ॥ ౬ ॥

తా. వృషభమునకు పంచమమున బుధుఁడును, సప్తమమునందు చంద్రుఁడును, ద్వాదశమునందు బృహస్పతియును, నవమాధిపతి నీచుఁడై ద్వాదశమునందుండిన దత్తపుత్రుఁడగును.

నృయుగ్మాత్పంచమేసూర్యే శుక్రేకన్యాగతేయదా ।
దృష్టిహీనేసుతస్థానే గురోర్దత్తాదయస్స్మృతాః ॥ ౭ ॥

తా. మిథునమునకు పంచమమున సూర్యుఁడును, కన్యకయందు శుక్రుఁడును, పుత్రస్థానము బృహస్పతి దృష్టిరహితమైయున్న యెడల దత్తాదులు పుత్రులగుదురు.

కుళీరాత్పంచమే చంద్రే భౌమే షష్ఠాష్టమస్థితే ।
శుభాధిపే గురౌ నీచే దత్తయోగాత్సుతంలభేత్ ॥ ౮॥

తా. కర్కాటకమునకు పంచమమున చంద్రుడును షష్ఠమమునందుగాని, అథవా సప్తమమందుగాని అంగారకుడును బృహస్పతి శుభస్థానాధిపతియై నీచుడై నయున్న యెడల దత్తపుత్రయోగమువలన పుత్రప్రాప్తియగును.

మృగేర్కాత్పంచమే శుక్రే కామే రాహు సమన్వితే ।
కారకే రిఫసంస్థేచ దత్తయోగాత్సుతంలభేత్ ॥ ౯॥

తా. మకరమునందు సూర్యుడుండి ఆసూర్యునికి పంచమమున శుక్రుడును, సప్తమమునందు రాహువును, పుత్రకారకుండు ద్వాదశమందును వున్న యెడల దత్తపుత్రప్రాప్తియగును.

అంగనాత్పంచమే సౌమ్యే లగ్నాత్కామే ధరాసుతే ।
కారకే మేషసంస్థేచ దత్తపుత్రోభవిష్యతి ॥ ౧౦॥

తా. కన్యారాశి పంచమమున బుధుడును, లగ్నమునకు సప్తమమున కుజుడును, పుత్రకారకుడు మేషమునందునుయున్న యెడల దత్తపుత్రుడగును.

జూకలగ్నాద్దారగతే మాందౌ వ్యోమగతే గురౌ ।
పుత్రేశేన్యస్వభావస్థే తస్యదత్తాదయస్సుతాః ॥ ౧౧॥

తా. తులాలగ్నమునకు సప్తమమున గుళికుడును, దశమమునందు గురుడును, పుత్రస్థానాధిపతి అన్యగ్రహరాశియందును వున్న యెడల దత్తాదిపుత్రు లగుదురు.

దత్తస్వీకారాత్పరం ఔరసజననయోగః.

వృశ్చికాన్నవమాధీశే పుత్రసంస్థే వ్యయే గురౌ ।
పుత్రస్థానే శుభైర్దృష్టే భౌమయుక్తేక్షవీక్షితే ॥ ౧౨॥
పరంతు పుత్రస్వీకారా దౌరసాజాయ తే సుతః ।

తా. వృశ్చికరాశికి తొమ్మిదవరాశ్యాధిపతి పంచమమునందును, ద్వాదశమునందు బృహస్పతియునువుండి, పుత్రస్థానము శుభగ్రహములచే [illegible] అంగారకునితో శేరిగాని జూడబడి [illegible] వుండిన యెడల ఆ

జాతకునికి దత్తపుత్రస్వీకారానంతరము ఔరసపుత్రుఁడు గలుగును.

వృశ్చికాత్పంచమే చంద్రే చంద్రాత్పంచమగే బుధే॥ ౧౩॥
కారకే బలసంయుక్తే పరం పుత్రో భవిష్యతి।

తా. వృశ్చికమునకు పంచమమున చంద్రుఁడును, ఆచంద్రునికి పంచమమునందు బుధుఁడును వుండి, పుత్రయోగకారకుఁడు బలిష్ఠుఁడై యుండినను, పుత్రస్వీకారానంతరమున ఔరసుఁడు గలుగును.

పునః ప్రకారాంతరేణ దత్తయోగాః.

కార్ముకాత్షష్ఠగే భౌమే కామేశే వ్యయగే బుధే॥ ౧౪॥
సురేడ్యే రిఃఫరంధ్రారి సంస్థే దత్తాదయస్సుతాః।

తా. ధనుస్సుకు షష్ఠమునందు కుజుఁడును, బుధుఁడు సప్తమాధిపతియై ద్వాదశమునందును, బృహస్పతి ద్వాదశాష్టమషష్ఠమములయందుగాని వుండినయెడల దత్తాదులు పుత్రులగుదురు.

మకరస్యభవాల్లగ్నాత్పంచమే మందభూమిజే॥ ౧౫॥
కారకే బలహీనేచ దత్తపుత్రో భవిష్యతి।

తా. మకరలగ్నమై పంచమమున కుజశనులుండి పుత్రయోగకారకుఁడు బలహీనుఁడై యున్నయెడల దత్తపుత్రుఁడగును.

పునః పుత్రస్వీకారాత్పరం ఔరసయోగః.

కారకే బలసంయుక్తే శుభగ్రహనిరీక్షితే॥ ౧౬॥
పరంతు పుత్రస్వీకారాదౌరసో జాయతే సుతః।

తా. పుత్రయోగకారకుఁడు బలయుక్తుఁడై శుభగ్రహములచేఁ జూడఁబడుచుండినయెడల పుత్రస్వీకారానంతరమున ఔరసుఁడు గలుగును.

దత్తపుత్రయోగః.

కుంభలగ్నాత్సుతే సూర్యే సూర్యాత్కామేశనైశ్చరే॥ ౧౭॥
సుతేశే పాపసంయుక్తే ధృవం పుత్రో హి దత్తకః।

తా. కుంభలగ్నమునకు పంచమమున సూర్యుఁడును, సూర్యునికి సప్తమమునందు శనియును వుండి పుత్రస్థానాధిపతి పాపగ్రహములతోఁ జేరియుండినయెడల [illegible]త్రుఁడు నిశ్చయముగ గలుగును.

దత్తపుత్రమరణయోగః.

తృతీయలాభరంధ్రస్థే సుతేశే వ్యయసంస్థితే॥ ౧౮॥
తస్యావసానసమయే దత్తపుత్రో మరిష్యతి ।

తా. పుత్రస్థానాధిపతి తృతీయైకాదశాష్టమద్వాదశములలో నెక్కడనైనను వుండినయెడల ఆజాతకునికి అవసానకాలమందు దత్తపుత్రుఁడు మృతుఁడగును.

దత్తపుత్రశత్రుయోగః.

సుతేశేరిఃఫసంస్థేచ రిపునాథయుతేపిచ॥ ౧౯॥
గురుదృష్టివిహీనేచ దత్తపుత్రో రిపుర్భవేత్ ।

తా. పుత్రస్థానాధిపతి ద్వాదశమందుండినను, షష్ఠస్థానాధిపతితో జేరినను గురుదృష్టి లేకయున్నను దత్తపుత్రుఁడు శత్రువగును.

పునర్దత్తమరణయోగః.

పుత్రనాథే వ్యయస్థేవా కామేశేనయుతేపివా॥ ౨౦॥
కారకేతుబలైర్హీనే దత్తపుత్రోపి మృత్యుభాక్ ।

తా. పుత్రస్థానాధిపతి ద్వాదశమందుగాని, సప్తమాధిపతితోఁ జేరిగానివుండి పుత్రయోగకారకుఁడు బలహీనుఁడై యుండినయెడల దత్తపుత్రుఁడు మృతుఁడగును.

పునర్దత్తపుత్రయోగః.

మీనలగ్నాత్సుతాధీశే భాగ్యే భాగ్యాధిపే వ్యయే॥ ౨౧॥
కారకే శత్రురాశిస్థే దత్తపుత్రో భవిష్యతి ।

తా. మీనలగ్నమునకు పంచమాధిపతి నవమమందును, నవమాధిపతి ద్వాదశమందునువుండి పుత్రయోగకారకుఁడు శత్రుస్థానమందున్నయెడల దత్తపుత్రుడగును.

ఆపత్కాలేదత్తమృతియోగః.

పంచమే నవమే పాపా కారకో దుర్బలో యది॥ ౨౨॥
తస్యాపత్కాలసమయే దత్తపుత్రో మరిష్యతి ।

తా. పంచమనవమములయందు పాపగ్రహములుండి పుత్రకారకుఁ

డుబలహీనమైయున్న యెడల ఆజాతకుని ఆపత్కాలమందు దత్తపుత్రుండు మృతుడగును.

దత్తపుత్రమృతిదోష ప్రాయశ్చిత్తకథనం.

ప్రాయశ్చిత్తంకృతంచేత్స్యా దాయుష్మంతం సుతంలభేత్॥
శంకరస్యవచశ్శ్రుత్వా దేవీప్రోవాచసాదరమ్।

తా. ప్రాయశ్చిత్తముఁజేసినయెడల ఆయుష్మంతుఁడైన పుత్రుఁడులభించుననిన శంకరునియొక్క వచనము నాకర్ణించి పార్వతీదేవి యాదరముతో మఱియు నిట్లనియె.

కథంతుశివకర్తవ్యం ప్రాయశ్చిత్తంవదప్రభో॥ ౨౮॥
ఇతిదేవ్యావచశ్శ్రుత్వా పునఃప్రోవాచశంకరః।

తా. ఓపరమేశ్వరుఁడా! ప్రాయశ్చిత్తంబేలాగుఁ జేయవలయునట్టి తెఱంగెఱుంగించుమనిన పార్వతివచనము నాకర్ణించి మఱియు పరమేశ్వరుం డిట్లనియె.

దత్తపుత్రనాశదోష నివారణార్థం శివపూజాప్రకారః.

దత్తపుత్రలయస్యాస్య ప్రాయశ్చిత్తం శ్రుణుష్వభో॥ ౨౯॥
ఏకాబ్దంశివపూజాతు కర్తవ్యానియమేనవై।

తా. ఈదత్తపుత్రనాశమునకు ప్రాయశ్చిత్తముఁ జెప్పెద వినుము. ఒకసంవత్సరము నియమముతో శివపూజచేయవలయును.

ప్రాతరుత్థాయసుస్నాత్వా కృత్వాసంధ్యాజపాదికమ్॥ ౩౦॥
సంకల్ప్యవిధివత్తత్ర తద్దోషవినివర్తయే।

తా. ప్రాతఃకాలమునలేచి స్నానముచేసి సంధ్యాజపాదులు నెరవేర్చి దత్తపుత్రనాశమునకు నిమిత్తమైన పాపనివారణముకొఱకు విధ్యుక్తప్రకారము శివపూజచేసెదనని సంకల్పించవలయును.

ఇతిధ్యాత్వాముదాలింగం కృత్వాగణపతింతదా॥ ౩౧॥
ఆవాహ్యవిధివత్పూజాం కృత్వామాసిజితేంద్రియః।

తా. ఈలాగునసంకల్పముఁజేసి సంతోషయుక్తుఁడై లింగమును గణపతినిం జేసివాట్లయందు శివగణపతులనావాహించి జితేంద్రియుడును మా

నియున్నై విధ్యుక్తప్రకారము పూజింపవలయును.

శివపూజాబ్రాహ్మణసమారాధనాభ్యాం దత్తపుత్రస్యాయుఃప్రాప్తిఃకథనం

షోడశైరుపచారైశ్చ సద్యోజాతాదిమంత్రకైః॥ ౨౮॥
పంచాక్షరేణమంత్రేణ బిల్వైరభ్యర్చయేత్తిలైః।
సాక్షతైశ్శతరుద్రైశ్చ అభిపూజ్యయథావిధి॥ ౨౯॥
ప్రదక్షిణనమస్కారాన్కృత్వాభక్తిసమన్వితః।
స్తుత్వాచవివిధైస్తోత్రైస్థిత్వాధ్యాత్వాసదాశివమ్॥ ౩౦॥

తా. సద్యోజాతాదిమంత్రములచేతను,పంచాక్షరమంత్రములచేతను, శతరుద్రమంత్రములచేతను, తిలాక్షత బిల్వపత్రములచే విధ్యుక్తప్రకారముగా షోడశోపచారములచే పూజచేసి భక్తియుక్తుఁడై ప్రదక్షిణనమస్కారముల నాచరించి నిలచి నానావిధస్తోత్రములచే స్తుతించి ధ్యానముఁజేసి ప్రార్థింపవలయును.

దేవదేవమహాదేవ వృషభధ్వజ శంకర।
ఆయుష్యందేహిమేపుత్రం కురుకాల నివారణమ్॥ ౩౧॥

తా. ప్రార్థనఁజేయు విధానము దేవతలకు దేవుఁడును, వృషభధ్వజుఁడును సుఖప్రదుఁడైన పరమేశ్వరా, నాపుత్రునికి ఆయుష్యము నిచ్చి మృత్యునివారణమునుఁజేయుము.

మమజన్మార్జితంపాప మనివార్యమపిప్రభో।
నివార్యసర్వపాపాని పుత్రస్యాయుః ప్రదోభవ॥ ౩౨॥

తా. నేను జన్మాంతరమున జేసినపాపము నివారణము జేయుట కసాధ్యమైనదైనను నిగ్రహానుగ్రహసమర్థుఁడైన నీవు నాపాపములని వారించి నాపుత్రునికి ఆయుష్యము నిచ్చువాఁడకమ్ము.

ఇతిసంప్రార్థ్యదేవేశం పూజామబ్దం కరోతిచేత్।
ప్రాప్నుయాచ్చతదాయుష్యం దత్తపుత్రస్య తత్క్షణాత్॥ ౩౩॥

తా. పరమేశ్వరుని యిట్లుప్రార్థించి యిదేలాగున నొక సంవత్సరము పూజచేసినయెడల దత్తపుత్రున కాయుష్యప్రాప్తియగును.

పత్రాణాం తేదిం జాతా సమ్యక్ గ్రోజయేద్రుద్రసంఖ్యయా।

శుద్ధాంతేనావిధో క్తవ్యం సఘృతం దక్షిణాయుతమ్॥ ౩౮॥
ఏవంకృతంచే త్తస్యాయు ర్జాయతే శతసంఖ్యయా ।

తా. ఇట్లు పూజించి సంవత్సరాంతరమున శుద్ధచిత్తుడై విశేషఘృతదక్షిణలతోఁజేరిన సమారాధనమును పదకొండుమందికి తక్కువగాకయుండునట్లు బ్రాహ్మణులకు జేయవలయును. ఈలాగున పూజయును బ్రాహ్మణ సమారాధనమునుఁజేసినయెడల నూరు సంవత్సరములు ఆయుష్యముగలవాఁడై పుత్రుఁడు సుఖమునుబొందును.

ఇత్యుమామహేశ్వరసంవాదే సంతానదీపికాయాం
దత్తపుత్రచిరాయుః ప్రాయశ్చిత్తలక్షణంనామ
చతుర్థోఽధ్యాయః.

తా. ఇట్లు పార్వతీ పరమేశ్వరసంవాదమైన సంతాన దీపికయందు దత్తపుత్రున కాయుస్సుగలిగెడి ప్రాయశ్చిత్తమును దెలుపు నాలుగవ అధ్యాయము సమాప్తము.

శ్రీగురుభ్యోనమః.

పంచమాధ్యాయ ప్రారంభః.

అనపత్యలక్షణ ప్రతిపాదకమ్.

అథాతస్సంప్రవక్ష్యామి అనపత్యస్య లక్షణమ్ ।
శ్రుణుష్వశ్రద్ధయాదేవి గిరిజేసుతవృద్ధిదమ్॥ ౧॥

తా. అనంతరమున సంతానముగలగకుండెడులక్షణములజెప్పెద. ఓ పార్వతీఆదరముచేవినుము. పుత్రప్రాప్తియగునని పరమేశ్వరుండిట్లనియె.

అపుత్రయోగః.

గురులగ్నేశదారేశ పుత్రస్థానాధిపేషుచ ।
సర్వేషుబలహీనేషు వక్తవ్యాత్వనపత్యతా॥ ౧॥

తా. బృహస్పతియును, లగ్నాధిపతియును, సప్తమాధిపతియును, పంచమాధిపతియును బలహీనులై వున్నయెడల సంతానము గలగదని జెప్పవలయును.

ప్రకారాంతరేణ అపుత్రయోగః.

పుత్రస్థానంగతే పాపే తదీశే నీచసంస్థితే ।
శుభదృష్టివిహీనే చ వక్తవ్యాత్వనపత్యతా ॥ ౩ ॥

తా. పంచమమందు పాపగ్రహముండి ఆపంచమస్థానాధిపతి నీచస్థానమునుఁబొంది శుభగ్రహదృష్టి లేక వుండినయెడల సంతానము కలుఁగదని జెప్పవలయును.

పాపద్వయమధ్యగతే జీవే పుత్రాధిపే చ బలహీనే ।
సుతభే త్వశుభయుతే సంతతినాశో వినిర్దేశ్యః ॥ ౪ ॥

తా. రెండు పాపగ్రహములమధ్యమందు బృహస్పతియును, పంచమాధిపతి బలహీనుఁడుగాను పంచమమున పాపగ్రహములును వున్నయెడల సంతానహీనమని జెప్పవలయును.

నీచారిమూఢోప్యగతే సుతేశే రిఃఫారిరంధ్రాధిపసంయుతే వా ।
సుతస్య నాశో కథితోఽత్ర తద్జ్ఞైః శుభైరదృష్టే సుతభే సుతేశే ॥ ౫ ॥

తా. పుత్రస్థానాధిపతి నీచస్థానమునుగాని శత్రుక్షేత్రమునుగాని మూఢత్వమునుగాని బొందియుండినను, అథవా ద్వాదశ షష్ఠాష్టమాధిపతులతోఁ జేరి శుభగ్రహదృష్టి లేకవుండి పంచమమును శుభగ్రహము జూడకవుండినను పుత్రులుగలుగరని జ్యోతిశ్శాస్త్రజ్ఞులు జెప్పుదురు.

పంచమే నవమే పాపే తదీశే నీచసంస్థితే ।
కారకే నీచరాశిస్థే వక్తవ్యాత్వనపత్యతా ॥ ౬ ॥

తా. పంచమ నవమములయందు పాపగ్రహములుండి, ఆ పంచమ నవమస్థానాధిపతులను పుత్రయోగకారకుఁడును నీచస్థానములయందు వున్నయెడల సంతతిగలుగదనవలయును.

మేషసింహాళినక్రేషు రాశ్యేకా నవమాభవేత్ ।
తదీశే నయుతే క్లీబే వక్తవ్యాత్వనపత్యతా ॥ ౭ ॥

తా. మేషసింహ వృశ్చిక మకరములలో నొకటినవమమై ఆనవమస్థానాధిపతి నపుంసకగ్రహముతోఁ జేరివుండినయెడల సంతానము లేదనవలయును.

ఇత్యుమామహేశ్వరసంవాదే సంతానదీపికాయాం
అనపత్యలక్షణంనామ పంచమోధ్యాయః.

తా. ఇట్లు ఉమామహేశ్వరసంవాదమైన సంతానదీపికయందు సంతతిహీనుల లక్షణప్రతిపాదకమైన ఐదవ అధ్యాయము సమాప్తము.

షష్ఠాధ్యాయ ప్రారంభః.
రేతస్స్కన్నలక్షణప్రతిపాదకః.

అథాతస్సంప్రవక్ష్యామి స్కన్నదోషంహిగర్భతః।
పితృశాపాత్తుసంప్రాప్త శృణుష్వాక్యేసుతప్రదమ్॥ ౧॥

తా. అనంతరమున పితృశాపము మొదలైన దోషమువలన గర్భమునుండి రేతస్సు జారిపోవులక్షణములఁజెప్పెదవినుము పార్వతీ, పుత్రప్రదమగునని పరమేశ్వరుం డిట్లనియె.

లగ్నేశస్థిరరాశీశో రాహుణాసహితోయది।
మైథునేస్కన్నతాంరేతో వ్రజేచ్చాగర్భతామసాత్॥ ౨॥

తా. లగ్నాధిపతియుండు రాశ్యధిపతి రాహుతో చేరియున్నయెడల గర్భమునుండి రేతస్సు జారిపోవును.

పితృశాపాద్వీర్యస్కన్నయోగః.

సుతనాథేరిసంస్థేచ చంద్రేణసహితేక్షితే।
కారకేవ్యోమ్నిగేస్కన్నం పితృశాపాద్భవిష్యతి॥ ౩॥

తా. పంచమాధిపతి షష్ఠస్థానమందుండినను చంద్రునితోచేరినను అథవా జూడఁబడినను దశమమందు పుత్రయోగకారకుడున్నయెడల పితృశాపమువలన గర్భము జారిపోవును.

ప్రకారాంతరేణ వీర్యస్ఖన్నయోగః.

నవమాధిపతౌలగ్నే వ్యయేశసహితేమృగే।
మందదృష్టియుతేస్కన్నం పితృశాపాద్భవిష్యతి॥ ౪॥

తా. నవమాధిపతి లగ్నమందును, ద్వాదశస్థానాధిపతి మకరమందుండి శనిచేజూడఁబడుచున్నయెడల పితృశాపమువలన [illegible]

పంచమాధిపతౌ కామే కామేశే రిఃఫగే బుధే।
పాపదృష్టియుతేస్కన్నం పితృశాపాద్భవిష్యతి॥ ౫॥

తా. పంచమాధిపతి సప్తమమందును, సప్తమాధిపతి ద్వాదశమందును, బుధుఁడు పాపగ్రహముచేఁ జూడఁబడుచున్న యెడల పితృశాపమువలన గర్భముజారును.

జాయాస్థానాధిపే క్రూరే సుతేశే నయుతేక్షితే।
జాయాయారజసోత్పత్తే ర్బాధాస్యాదుదరేబహు॥ ౬॥

తా. పాపగ్రహము సప్తమాధిపతియై పంచమాధిపతితోఁ జేరిగాని జూడఁబడిగాని వున్న యెడల భార్యకు రజస్సుపుట్టుకాలమున హృదయమందు బహుబాధగలుగును.

కామేశే పుత్రభావస్థే రిపునాథే విలగ్నగే।
రజః ప్రాదుర్భవాత్తస్య జాయాయా ఉదరేవ్యథా॥ ౭॥

తా. సప్తమాధిపతి షష్ఠమందును, షష్ఠాధిపతి లగ్నమందును తన్న యెడల ఆపురుషునిచే రేతస్సువలన భార్యకు బాధగలుఁగును.

కామేశే సుతభావస్థే సుతేశే చంద్రసంయుతే।
వ్యయస్థేరజసః ప్రాక్స్యాత్పరంవా హ్యుదరవ్యథా॥ ౮॥

తా. సప్తమాధిపతి పంచమమందును, పంచమాధిపతి చంద్రునితోఁ చేరి ద్వాదశమందును వున్న యెడల రజస్సుపుట్టుటకు ముందుగాని పుట్టినసంతరముగాని ఉదరమునందు వ్యధగలుగును.

సుతస్థానాధిపే భౌమే జయానాథ యుతేక్షితే।
భక్షితం క్రిమిభిస్తత్ర రేతోగర్భతవేన్నృణామ్॥ ౯॥

తా. కుజుఁడు పంచమస్థానాధిపతియై సప్తమస్థానాధిపతితోఁ జేరిగాని జూడఁబడిగాని యున్న యెడల గర్భమందు రేతస్సు క్రిములచే భక్షింపఁబడును.

నవమే పాపసంయుక్తే దారేశే పాపసమన్వితే।
[illegible] పాపసంయుక్తే క్రిమితాపోఽబ్జాయతే॥ ౧౦॥

తా. నవమమందును, సప్తమమందును, పాపగ్రహములుండి గురువు పాపగ్రహయుక్తుండై యుండినయెడల క్రిమికూపమౌను. అనఁగా గర్భము క్రిములకు స్థానముగా వుండును.

ఏవమాదిమహాద్బాధా పితృశాపాత్సముద్భవేత్ ।
తద్దోషపరిహారార్థం ప్రాయశ్చిత్తంకరోతిచేత్ ॥
గర్భంధృత్వాసుతంలబ్ధ్వా పరంముదమవాప్నుయాత్ ॥ ౧౧॥

తా. ఇదిమొదలగు మహావ్యథ పితృశాపమువలన సంభవించును. అట్టిపాపపరిహారముకొఱకు ప్రాయశ్చిత్తము నాచరించినయెడల గర్భమునుపొంది పుత్రునిఁగని విశేషసంతోషము నొందును.

ఇతిశ్రుత్వాశుభంవాక్యం శంకరస్య ముఖాచ్చ్యుతమ్ ।
పప్రచ్ఛపరయాభక్త్యా పునస్తంమేనకాత్మజా॥ ౧౨॥

తా. ఇవ్విధంబున పరమేశ్వర ముఖోద్గతంబైన శుభవాక్యము నాకర్ణించి మేనకాపుత్రికయైన పార్వతి భక్తితో ప్రాయశ్చిత్తవిధానము నానతిమ్మని మరల పరమేశ్వరునిఁ బ్రశ్న చేసెను.

పితృశాపనివారణ ప్రాయశ్చిత్తప్రకారః.

దేవివక్ష్యామితేప్రీత్యా పితృశాపస్యమోచనమ్ ।
శాంతించనైజమేషాఖ్యం కుర్యాత్తన్మోచనేగజే॥ ౧౩॥

తా. ఓపర్వతరాజపుత్రీ! ప్రీతితో నీకు పితృశాపనివారకోపాయం తెలుంగించెద వినుము. అట్టి పితృశాప నివారణముకొరకు నైజమేషమను శాంతి నాచరింపవలయును.

నైజమేషయంత్రోద్ధారక్రమః.

యంత్రంకృత్వానైజమేషం పూజయేన్మండలంశుభమ్ ।
మండలాంతేతువిప్రాయ దద్యాత్తందక్షిణాయుతమ్॥ ౧౪॥
పితృశాపంవిముచ్యేత సుపుత్రంలభతేధ్రువమ్ ।

తా. నైజమేషమనుయంత్రముసుకల్పించిమండలమనగా నలభై [illegible] [illegible] భక్తితో యంత్రమును పూజించి మండలాంతమున [illegible]

సహితమైనయంత్రమును బ్రాహ్మణునికొరకు దానమిచ్చినమొదల పితృశాపమునివర్తించును. సుపుత్రుఁడుగలుగు. ఇందుకు సంశయములేదు.

యంత్రక్రమంచవక్ష్యామి శ్రుణుపార్వతి భక్తితః ।
సువర్ణేవాథవారౌప్యే తామ్రేవాష్టనిష్కకైః ॥

తా. యంత్రక్రమమును దెల్పెద భక్తితో వినుము పార్వతీ, ఎనిమిదినిష్కములయెత్తుగల సువర్ణమునందుగాని, రజతమునందుగాని,అథవా తామ్రమునందుగాని యంత్రమును కల్పించవలయును. నిష్కప్రమాణం బెఱుంగించెదవినుము.

బాలసూర్యమరీచిస్థ రజోరేణురితిస్మృతమ్ ।
తేష్టాలీక్షాతుతాస్తిస్రః రజస్సర్షప ఉచ్యతే ॥
తేష్టాయవమితిప్రోక్తం తేష్టామాష ఇతిస్మృతమ్ ।
మాషషోడశకంవింద్యాత్స్వర్ణాంకర్షస్తుషోడశ ॥
తేష్టానిష్కమితిప్రోక్తం తేనయంత్రంతు కారయేత్ ॥

తా. గవాక్షీయందు వ్యాపించియుండు సూర్యకిరణమందు కనుపించు సూక్ష్మపరాగము రేణువనంబడును. అట్టిరేణువులు యెనిమిదియైన లిక్షయనబడును. అట్టిలిక్షలుమూడైన సర్షపమనబడును. అట్టిసర్షపములు యెనిమిదియైన ఒకయవమనఁబడును. అట్టియవలు ఎనిమిదియైన ఒకమాషమనబడును. అట్టిమాషములుపదియారైన ఒకకర్షమనబడును. అట్టికర్షములుయెనిమిదియైన ఒకనిష్కమనంబడును. ఇట్టినిష్కప్రమాణముగల సువర్ణాదులవలన యంత్రము కల్పించవలయును.

లిఖిత్వాప్రణవంమధ్యే త్రికోణం తద్బహిఃక్రమాత్ ।
తద్బహిఃపంచకోణంస్యాద్వృత్తత్రయమథాలిఖేత్ ॥

తా. మధ్యభాగమునందు వృత్తమును, అనంతరము త్రికోణమును,అనంతరము పంచకోణమును అనంతరమువృత్తత్రయమును వ్రాయవలెను.

ప్రణవేకామబీజంతు లిఖిత్వావిష్ణుబీజకమ్ ।
త్రికోణేవిలిఖేత్ [illegible] త్పంచకోణేయుభ్యాక్రమమ్ ॥

తా. వృత్తమందు కామబీజమును విష్ణుబీజమును వ్రాసి అనంతరము త్రికోణమందును, అనంతరము పంచకోణమందును ఇదేబీజములనే క్రమముగ వ్రాయవలయును.

నైజమేవమహాయంత్రం ప్రత్యహంపూజయేచ్ఛుచిః।
దశాసంతర్పయేన్నిత్యం మంత్రసాహస్రిసంఖ్యయా॥ ౨౦॥

తా. ఇట్లు కల్పించిన నైజమేవమను మహాయంత్రమును ప్రతిదినము పరిశుద్ధుడై పూజించి మూలమంత్రమును సహస్రావర్తి జపించి జపమునకు పదిఅంశములు అధికముగా తర్పణమునుఁ జేయవలయును.

తద్దశాంతంహునేత్పశ్చా ద్దశాంశం ద్విజభోజనమ్ ।
యంత్రంవిప్రాయదాతవ్యం యథావిత్తానుసారతః॥ ౨౧॥

తా. తర్పణమునకు దశాంశము హోమమును, హోమమునకు దశాంశము బ్రాహ్మణభోజనమునుఁ జేసి అనంతరము యథాశక్తిదక్షిణతోడ యంత్రమును బ్రాహ్మణునకు దానమివ్వవలయును.

కామయంత్రంప్రదాస్యామి సుపుత్రోత్పత్తిహేతవే।
ఆయుష్మంతంసుతందేహి కామరాజసుతప్రద॥ ౨౨॥
ఇతిదత్వాతుతంయంత్రం బ్రాహ్మణాయ మహాత్మనే।
దానేనానేనగిరిజే పితృశాపాద్విముచ్యతే॥ ౨౩॥

తా. పుత్రప్రదుఁడగు ఓకామరాజా! సుపుత్రుఁడు పుట్టుటకొరకు కామయంత్రమును దానమిచ్చెదను. ఆయుష్మంతుఁడైన పుత్రునిఁగలుగఁజేయుము. అను నీయర్థముగల యీమంత్రమునుజెప్పి పూజ్యుడైన బ్రాహ్మణునకు యంత్రమును దానమిచ్చినయెడల పితృశాపము నివర్తించిపోవును.

తతస్సపుత్రాన్సంలబ్ధ్వా పౌత్రనప్తృసమన్వితః।
స్థిత్వాభూమౌమహాభోగీ ముదిమాప్నోతిపౌత్రకీ॥ ౨౪॥

తా. అనంతరము పుత్రపౌత్రప్రపౌత్రులనుబొంది భూలోకమునందు విశేషసౌఖ్యమ్ములనొంది సంతోషించును.

ఏతత్తే కథితం దేవి పితృశాప విమోచనమ్ ।
గుహ్యాద్గుహ్యతరం లోకే తవ స్నేహాన్మయేరితమ్ ।
న ప్రకాశ్యం త్వయా లోకే రహస్యం దేవతైరపి॥

తా॥ ఓ పార్వతీ! రహస్యములలో రహస్యమైన యీ పితృశాపవిమోచనోపాయమును నీయందు విశ్వాసముచే నీకుఁ జెప్పితిని. దేవతులకును గోప్యమైన ఈరహస్యమును లోకమునందు ప్రకాశపరచకుము.

ఇత్యుమామహేశ్వరసంవాదే సంతానదీపికాయాం శేత
స్కన్నప్రాయశ్చిత్తవిధిర్నామ షష్ఠోధ్యాయః.

తా. ఇట్లు ఉమామహేశ్వరసంవాదమైన సంతానదీపికయందు శేతస్కన్నప్రాయశ్చిత్తమునుఁ దెలుపు ఆరవ అధ్యాయము సమాప్తము.

సప్తమాధ్యాయ ప్రారంభః.

గర్భస్రావలక్షణ ప్రతిపాదకః.

అథాతస్సంప్రవక్ష్యామి గర్భస్రావస్యలక్షణమ్ ।
రహస్యం సర్వదేవానాం శృణుష్వగిరిజే నఘే॥ ౧॥

తా. అనంతరమున సకల దేవతులకునుఁ గోప్యమైన గర్భస్రావలక్షణమునుఁ జెప్పెదవినుమని నగ్గిరిరాజపుత్రితో పరమేశ్వరుండిట్లనియె.

గర్భస్రావయోగాః.

దారేశస్థితరాశీశో రవిణాస్తంగతో యది ।
కారకో నీచరాశిస్థో గర్భస్రావోహిజాయతే॥ ౨॥

తా. సప్తమాధిపతియుండు రాశ్యధిపతి సూర్యునితోచేరి అస్తుఁడుగాను, పుత్రయోగకారకుఁడు నీచరాశియందును వున్నయెడల గర్భస్రావమగును.

మేషూరణగతశ్చంద్రో గురుస్సప్తమగో యది ।
సుతేశో బలహీనశ్చేత్స్రావగర్భోహిజాయతే॥ ౩॥

తా. దశమమందుచంద్రుఁడును, సప్తమమందు బృహస్పతియును, పంచమస్థానాధిపతి బలహీనుఁడుగాను వున్నయెడల గర్భస్రావమగును.

మేషలగ్నే సముత్పన్నే పంచమే శేవ్యయంగతే ।

పంచమే చంద్రమాంద్యోశ్చే త్తదాస్రావో భవిష్యతి ॥ ౪ ॥

తా. మేషము జన్మలగ్నమై పంచమాధిపతి ద్వాదశమందున్న పంచమమందు చంద్రగుళికలును వున్న యెడల గర్భస్రావమగును.

వృషభాత్పంచమే శుక్రే తదీశే షష్ఠరాశిగే ।

కారకే వ్యయరాశిస్థే స్త్రీగర్భోజాయతే తదా ।

పుంగర్భో జాయతే స్రావః క్వచిద్గర్భో భవిష్యతి ॥

తా. వృషభలగ్నమునకు పంచమమున శుక్రుఁడును, ఆపంచమాధిపతి షష్ఠమందును, పుత్రయోగకారకుఁడు ద్వాదశమమందున్న యెడల స్త్రీగర్భము జీవించును, పురుషగర్భము స్రావమగును. ఒకానొకప్పుడు గర్భమౌను.

మిథునాత్పంచమే శుక్రే సపాపే స్తంగతేపివా ।

కారకేణయుతే దృష్టే గర్భస్రావో భవిష్యతి ॥ ౬ ॥

తా. శుక్రుఁడు పాపగ్రహముతోఁ జేరిగాని అస్తంగతుఁడైగాని మిథునలగ్నమునకు పంచమమందుండి పుత్రయోగకారకునితోఁ జేరిగాని జూడఁబడిగాని వున్న యెడల గర్భస్రావమగును.

కుళీరాత్పంచమే చంద్రే శనిదృష్టేయుతే తథా ।

కారకే మూఢసంయుక్తే గర్భస్రావో భిజాయతే ॥ ౭ ॥

తా. చంద్రుఁడు శనితోఁ జేరిగాని, జూడఁబడిగాని, కర్కాటకమునకు పంచమమందును పుత్రయోగకారకుఁడు మూఢయుక్తుఁడుగానున్న యెడల గర్భస్రావమగును.

సింహాత్పంచమగే మందే మందాత్షష్ఠంగతే గురౌ ।

తదీశే వ్యయరాశిస్థే జాయతే స్రావదర్శనః ॥ ౮ ॥

తా. సింహమునకు పంచమమున శనియును, ఆశనికి షష్ఠమందు బృహస్పతియును, ఆషష్ఠాధిపతి ద్వాదశమందును వుండిన యెడల గర్భస్రావమగును.

రక్తస్రావయోగః.

శన్యాయాన్వితగే జీవే జీవాత్పంచమతః కృశీ ।

మందాత్పంచమగే భౌమే రక్తస్రావో భవిష్యతి ॥ ౯ ॥

తా. కన్యాలగ్నమునకు పంచమమున బృహస్పతియును, బృహస్పతికి పంచమమున చంద్రుండును, చంద్రునకు పంచమమున కుజుండునున్న యెడల రక్తస్రావమగును.

కాళాత్కామేథరాసూనౌ మందయుక్తేథవాభృగౌ ।
రక్తస్రావాచ్ఛిశోర్నష్టం భవిష్యతినసంశయః॥ ౧౦॥

తా. కుజుఁడు శుక్రునితోగాని శనితోగాని జేరి తులాలగ్నమునకు సప్తమమునందుండిన యెడల రక్తస్రావమువలన శిశునాశమగును.

కీటాత్సుతగతేచంద్రే రాహుణాసహితేక్షితే ।
కోదండాద్వాతథాచంద్రేగర్భస్రావోభిజాయతే॥ ౧౧॥

తా. చంద్రుఁడు రాహుతోజేరిగాని జూడఁబడిగాని వృశ్చికలగ్నమునకుగాని ధనుర్లగ్నమునకుగాని పంచమమందుండిన యెడల గర్భస్రావమగును.

నక్రాత్కుంభాత్సుతేసౌమ్యే శత్రుయుక్తేక్షితేథవా ।
కారకేరంధ్రరిఃఫారి సుతేస్రావోభిజాయతే॥ ౧౨॥

తా. బుధుఁడు శత్రుగ్రహముతో చేరిగాని జూడఁబడిగాని మకరమునకుగాని కుంభమునకు పంచమమందును పుత్రయోగకారకుఁడు షష్ఠాష్టమద్వాదశములయందుగాని వున్నయెడల గర్భస్రావమగును.

మీనాత్పంచమగేసూర్యే సూర్యాత్పంచమగశ్శశీ ।
కామేశేబలహీనేచ గర్భస్రావోభిజాయతే॥ ౧౩॥

తా. మీనలగ్నమునకు పంచమమందు సూర్యుఁడును, సూర్యునికి పంచమమందు చంద్రుఁడును, సప్తమాధిపతి బలహీనుఁడుగానున్నయెడల గర్భస్రావమగును.

సుతేశేకామరాశిస్థే కామేశేనిధనంగతే ।
తత్స్రావంతుత్వచాజాతం భవిష్యతి నసంశయః॥ ౧౪॥

తా. పంచమాధిపతి సప్తమమందును, సప్తమాధిపతి అష్టమమందున్నయెడల చర్మముతోడ గర్భస్రావమగును.

పుత్రేశేవ్యయరాశిస్థే వ్యయేశేసుతరాశిగే।
కారకేశత్రుసంయుక్తే గర్భస్రావోభిజాయతే॥ ౧౫॥

తా. పంచమాధిపతి ద్వాదశమందును, ద్వాదశాధిపతి పంచమమందును, పుత్రయోగకారకుఁడు శత్రుగ్రహముతోఁ జేరియున్న యెడల గర్భస్రావమగును.

పంచమేనవమేచంద్రే రవిణాసంయుతేక్షితే।
కారకేనీచరాశిస్థే గర్భస్రావోభవిష్యతి॥ ౧౬॥

తా. చంద్రుఁడు సూర్యునితోఁ చేరిగాని జూడబడిగాని పంచమమునగాని నవమమునందుగానివుండి పుత్రయోగకారకుఁడైన బృహస్పతి నీచరాశియందు వున్న యెడల గర్భస్రావమగును.

నీచరాశిగతేసూర్యే సుతేశేనయుతేక్షితే।
కారకేణయుతేవాపి స్రావోగర్భస్యసంభవేత్॥ ౧౭॥

తా. సూర్యుఁడు నీచరాశియందుండి పంచమాధిపతితోఁగాని పుత్రయోగకారకుఁడగు బృహస్పతితోఁగాని చేరివుండినను, అథవా జూడఁబడినను గర్భస్రావమగును.

గర్భస్రావనిమిత్తపంచదోషాః.

గురుశాపసముత్పన్నం గర్భస్రావంతుపంచధా।
అన్యస్వాహరణాచ్చాపి తథాగర్భవధాచ్చవై॥ ౧౮॥
మార్జాలహననాత్పాపాద్గురోర్దూషణకారణాత్।
పంచపాపోద్భవోస్రావో ఋణాదపివిజాయతే॥ ౧౯॥
ప్రాయశ్చిత్తంశివేశక్త్యా విధ్యుక్తంకురుతేయది।
ఆయుష్మంతంసుతంలబ్ధ్వా పుత్రపౌత్రయుతోభవేత్॥ ౨౦॥

తా. గర్భస్రావము గురుశాపమువలనపుట్టినదని పరద్రవ్యాహరణమువల్లపుట్టినదని, గర్భనాశమునుఁజేసిన పాపమువలనపుట్టినదని, మార్జాలహనన పాపమువలన పుట్టినదని గురునిందవలన పుట్టినదని ఐదు విధమ్ములుగానుండును, జన్మాంతర ఋణమువల్లను గర్భస్రావమౌను. ఇట్టిగర్భస్రావ [illegible]

యుండెడు ప్రాయశ్చిత్తము నాచరించినయెడల ఆయుష్మంతులగు పుత్రపౌత్రులు గలుగుదురు.

గర్భస్రావనివారక ప్రాయశ్చిత్తవిధిః.

ఇతిశ్రుత్వాశుభంవాక్యం శంకరస్యముఖాచ్యుతమ్ ।
పునఃప్రోవాచగిరిజా బ్రూహీతిపరిహారకమ్॥ ౨౧॥

తా. శంకరముఖోద్గతమైన ఈవచనము నాకర్ణించి పార్వతి పాప పరిహారోపాయమును దెలుపుమని మరల పరమేశ్వరుని ప్రశ్నజేసెను.

గర్భస్రావనివృత్త్యైధాత్రీమంత్రక్రమః.

పార్వత్యావచనంశ్రుత్వా ప్రాయశ్చిత్తవిధింపునః ।
ప్రోవాచశంకరస్తత్ర ధాత్రీయంత్రవిధింశుభమ్ ॥
ధాత్రీమంత్రస్వరూపంచ సాంగోపాంగంషడంగకమ్॥

తా. పార్వతియొక్క వచనము నాకర్ణించి పరమేశ్వరుఁడు ప్రాయశ్చిత్తవిధానమును, శుభప్రదమగు ధాత్రీయంత్రమును, అంగోపాంగసహితముగ ధాత్రీమంత్రమునుఁ జెప్ప నారంభించెను.

ఈశానిధాత్రీమంత్రస్య రుషిర్బ్రహ్మప్రకీర్త్యతే ।
గాయత్రీఛంద ఇత్యుక్త్వా గర్భస్రావనివారణే॥
వినియోగోథహాంబీజం శంశక్తిర్బ్రహ్మకీలకమ్ ।
హ్రామిత్యాదికరన్యాస మంగన్యాసం తథైవచ॥

తా. ఓపార్వతీ! ధాత్రీమంత్రమునకు బ్రహ్మఋషియు, గాయత్రీఛందస్సు, గర్భస్రావనివారణముకొఱకు జపించెదనని వినియోగము. హాం- అనేఅక్షరము బీజము, శం- అనేఅక్షరము శక్తియు, బ్రహ్మకీలకము, హ్రాం- హ్రీం అనేబీజాక్షరములచే అంగన్యాసకరన్యాసముల నాచరింపవలయును

సర్వసృష్టికరబ్రహ్మన్యన్మయాసప్తజన్మసు ।
నివార్యార్జితపాపంమే జీవపుత్రంచదాపయ॥
ఇతిధ్యాత్వామహాత్మానంతు పంచపూజాంతథైవచ ।
కృత్వాతంమూలమంత్రంతు జపేద్ధాత్రీదాయినః॥

తా. ఓయీ సర్వప్రపంచమును సృజించెడు బ్రహ్మదేవుఁడా! సప్తజన్మము

యందు నేను జేసియుండెడు పాపమునునివారించి ఆయుష్మంతుఁడగు పుత్రునినాకు కలుగజేయుమను అర్థముగల సర్వస్పష్టికర అను మంత్రమును ఒక ముహూర్తము ధ్యానముచేసి పంచపూజచేయవలెను.

చతుర్ణామపిమంత్రాణాం నైజమేషసమన్వితమ్ ।
కాకవంధ్యానివృత్త్యర్థం జపేదష్టసహస్రికమ్॥

తా. అనంతరము కాక వంధ్యాదోషనివృత్తికొరకు వెనుక జెప్పిన నైజమేషమను మంత్రముతోడన ,, ధాతాదదాతునః '' అను నాలుగు మంత్రములను యెనిమిదివేలు జపింపవలయును.

స్రావగర్భనివృత్త్యర్థం జపేద్వింశత్సహస్రికమ్ ।
దశాంశంతర్పణం చైవ తద్దశాంశంహునేద్బుధః ।
బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా త్తద్దశాంశంయథావిధి॥ ౨౮॥

తా. గర్భస్రావనిమిత్తమగు పాపనివృత్తికొరకు నైజమేష మంత్రముతోడనైన చెప్పిన,,ధాతాదదాతు'' అనునాలుగుమంత్రములనే ఇరువది వేలుజపించి జపమునకు దశాంశమధికముగా తర్పణముచేసి తర్పణసంఖ్యకు దశాంశమధికముగా యథావిధిచేఁ బ్రాహ్మణసమారాధనము నాచరింపవలయును.

యంత్రక్రమంప్రవక్ష్యామి గర్భస్రావనివారకమ్ ।
సౌవర్ణరజతైస్తామ్రై ర్యంత్రంకృత్వాతుభక్తితః॥ ౨౯॥

తా. గర్భస్రావనివారకమగుయంత్రక్రమమునుఁదెలిపెదవినుము. సువర్ణరజతతామ్రములలోనొకటిచేభక్తితోయంత్రమునుకల్పించవలయును.

వృత్తాకారంత్రికోణంస్యాత్కోణాగ్రేత్ర్యక్షరంలిఖేత్ ।
తద్బాహ్యేసాధ్యనామాని తస్యోపర్యష్టకోణకమ్॥ ౩౦॥
అష్టకోణేషుతన్మంత్రం నైజమేషాదికంవచః ।
లిఖిత్వాయంత్రబాహ్యేతు భూపురేణ సమన్వితమ్॥ ౩౧॥

తా. వృత్తమును త్రికోణమునువ్రాసి త్రికోణాగ్రము అక్షరత్రయమును. తదనంతరము సాధ్యనామమును [illegible]

వ్రాసి అష్టకోణములయందు నై జమేమమను' మంత్రమును వ్రాసి యంత్ర బాహ్యప్రదేశమందు భూపురమును గల్పించవలయును.

యంత్రేబ్రహ్మాణమావాహ్య పూజయేత్షోడశైఃక్రమాత్ ।
యంత్రంస్పృష్ట్వాజపేన్మంత్ర మితిధాతాదదాతునః॥ ౩౨॥
ఋగ్భిశ్చతుర్భిస్సహిత ధాతృమంత్రంతువాగ్యతః ।
దినేదినేపృథక్పూజాం కృత్వామంత్రం తథాజపేత్ ॥ ౩౩॥

తా. పైనచెప్పినక్రమముగ కల్పించిన యంత్రమందు బ్రహ్మను ఆవాహనముచేసి షోడశోపచారములచే బూజించి యంత్రమును హస్తము చేస్పృశించుకొనినిశ్చలచిత్తుడై “ధాతాదదాతు” అనుమంత్రచతుష్టయమునుజపించి పూజచేసి ఈలాగుక్రమముగ ప్రతిదినమును పూజాజపములనాచరించవలయును.

ఏవంమండలమభ్యచ్య యంత్రంవిప్రాయదాపయేత్ ।
గురుశాపాత్సముత్పన్నం గర్భస్రావంనివార్యమే ॥ ౩౪॥
జీవపుత్రంప్రదేహ్యాశు యంత్రదానాత్పితామహ ।
కృతంపాపమసహ్యంమే యన్మయా పూర్వజన్మని॥ ౩౫॥
నివార్యతన్మహాత్పాపం జీవపుత్రంచదేహిమే ।
ఇత్యుక్త్వాయంత్రమాదాయ బ్రాహ్మణాయకుటుంబినే ।
శ్రోత్రియాయప్రదాతవ్యం గర్భస్రావనివృత్తయే॥

తా. పైనజెప్పినప్రకారము ఒకమండలము పూజించినంతర మాయంత్రమును బ్రాహ్మణున కివ్వవలయును. ఓయి బ్రహ్మదేవుడా, పితృశాపమువలనకలిగియుండెడు గర్భస్రావమునునివర్తించి ఆయుష్మంతుడగు పుత్రుని నాకు కలుగజేయుము. పూర్వజన్మమందు నేను జేసియుండెడి మహాత్పాపమును నివారణచేసి జీవించెడుపుత్రుని గలుగఁచేయుము. ఈ అర్థముగలపైనజెప్పియుండెడి మంత్రములనుఁజెప్పి శ్రోత్రియుడును కుటుంబియును ఐన బ్రాహ్మణునికొఱకు గర్భస్రావమునకునిమిత్తమగు పాపపరిహారమగుటకు దానమివ్వవలయును.

ఏవంకృతంతుగిరిజే ఆయుష్మంతం సుతంలభేత్ ।

[illegible]

తా. ఓపార్వతీ ! పైనచెప్పినక్రమమున యంత్రపూజాదానములను జేసి నవారెడల ఆయుష్మంతులగు కుమారులును ధనములును గలుగుదురు.

ఇదంరహస్యంపరమం ప్రీత్యాతవమయేరితమ్ ।

యస్యకస్యాపిదేవేశి నవక్తవ్యం త్వయానఘే॥

తా. ఓపార్వతీ ! అత్యంతరహస్యమగు ఈవిషయమును ప్రీతితో నీకు దెలిపితిని. ఇకను లోకమందు నెవరికిని, నీవు ప్రకాశపరచకమని పరమేశ్వరుడు పార్వతికి యానతిచ్చెను.

ధాతృమంత్రానుష్ఠానక్రమః.

అస్యశ్రీ ధాతృమహామంత్రస్య - బ్రహ్మఋషిః - గాయత్రీఛందః కమలాసనోదేవతా - హంబీజం-శంశక్తిః-బ్రహ్మకీలకం - గర్భస్రావప్రతిబంధకనివృత్త్యర్థేజపేవినియోగః - హ్రాం - అంగుష్ఠాభ్యాంనమః-హ్రీం-తర్జనీభ్యాంనమః-హ్రూం-మధ్యమాభ్యాంనమః- హ్రైం - అనామికాభ్యాంనమః-హ్రౌం-కనిష్ఠికాభ్యాంనమః-హ్రః - కరతలకరపృష్ఠాభ్యాంనమః-ఏవంహృదయాదిన్యాసః-లోకత్రయేణదిగ్బంధః॥ ధ్యానం॥ సర్వసృష్టికరబ్రహ్మన్యస్మయాసప్తజన్మసు । నివార్యార్జితపాపంమే జీవపుత్రంప్రదాపయ ॥ లమిత్యాది పంచపూజాంకుర్యాత్ ॥ మూలమంత్రః॥ ధాతాదదాతునోరయిమీశానో జగతస్పతిః । సనఃపూర్ణేనవానవత్ ॥ ౧॥ ధాతాప్రజాయాఉతరాయ ఈశేధాతేదంవిశ్వం భువనంజజాన। ధాతాపుత్రంయజమానాయదాతాతస్మాఉహవ్యంఘృతవద్విధేమ॥ ౨॥ధాతాదదాతునోరయింప్రాచీంజీవాతుమక్షితాం। వయందేవస్యధీమహిసుమతిగ్ంసత్యరాధసః॥ ౩॥ ధాతాదదాతుదాశుషే వసూనిప్రజాకామాయమీఢుషేదురోణే॥ తస్మైదేవాఅమృతా స్సంవ్యయంతాం విశ్వేదేవాసోఅదితిస్సజోషాః॥ ౪॥ఇతిజప్త్వాఉత్తరన్యాసాదికంకుర్యాత్॥ ఏవంవింశత్సహస్రజపః॥తద్దశాంశతర్పణం॥ తద్దశాంశహోమః॥తద్దశాంశబ్రాహ్మణభోజనం॥ మండలాంతే యంత్రదానమ్॥

ఇతి గర్భస్రావప్రతిబంధకనివృత్తిః.

ఇతి సంతానదీపికాయాం-సప్తమోధ్యాయః.

అథ అష్టమాధ్యాయ ప్రారంభః.

దేవశాపలక్షణప్రతిపాదకః.

అథాతస్సంప్రవక్ష్యామి దేవశాపస్యలక్షణమ్ ।
శృణుష్వపార్వతిత్వంహి పుత్రవృద్ధికరంపరమ్॥ ౧॥

తా. అనంతరమున దేవశాపలక్షణమును తెలిపెదవినుముపార్వతీ, పుత్రవృద్ధియగునని పరమేశ్వరుం డిట్లనియె.

సుతాధిపేశుభస్థానే శుభదృష్టివివర్జితే ।
పాపగ్రహేణసందృష్టే దేవశాపాత్సుతక్షయః॥ ౨॥

తా. పంచమస్థానాధిపతి శుభస్థానమందుండి శుభగ్రహముచేఁజూడఁబడక పాపగ్రహముచేఁ జూడఁబడుచుండినయెడల దేవశాపమువలన పుత్రనాశమగును.

దేవశాపాత్పుత్రనాశయోగః.

సుతస్థానేశుభైర్యుక్తే మందయుక్తేథవీక్షితే ।
శత్రుదృష్టియుతేవాపి దేవశాపాత్సుతక్షయః॥ ౩॥

తా. పంచమస్థానము శుభగ్రహములతోకూడి శనితోఁగూడిగాని, జూడఁబడిగానివుండి, శత్రుగ్రహదృష్టియున్నయెడల దేవశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థేపుత్రపేయత్ర భౌమయుక్తేథవీక్షితే ।
కారకేశుక్రసంయుక్తే దేవశాపాత్సుతక్షయః॥ ౪॥

తా. పంచమాధిపతి కుజునితోఁజేరిగాని, అథవా జూడఁబడిగాని,పంచమమందును, పుత్రయోగకారకుఁ[illegible]హస్పతి శుక్రునితోఁ జేరియుండినయెడల దేవశాపమువల[illegible]క లింగదా[illegible]మగును.

శుక్రేబలవిహీనేచ సుతేశేథా[illegible]భవతి [illegible]
దేవశాపమితిప్రోక్తం [illegible]పుత్రాయుష్యవివ[illegible]॥ ౫॥

[illegible] పుత్రస్థాయునాసి[illegible]హాధిపతిదాఁదశమందున

చంద్రుఁడు సూర్యునిచేఁ జూడఁబడుచును వున్న యెడల దేవశాప మనవ లయును.

సుతస్థానాధిపే సౌమ్యే భౌమక్షేత్రంగ తేయది।

కారకేఽస్తంగ తేజీవే దేవశాపాత్సుతక్షయః॥ ౭॥

తా. బుధుఁడు పంచమాధిపతియై కుజక్షేత్రమందును, పుత్రయోగ కారకుఁడగు బృహస్పతి అస్తుడుగాను వున్న యెడల దేవశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థానాధిపేమందే రవిణాస్తంగ తేయది।

జీవేబలవిహీనేచ దేవశాపాత్సుతక్షయః॥ ౮॥

తా. శనిపంచమాధిపతియై సూర్యునితోఁగూడి అస్తుడుగాను, బృహస్పతి బలహీనుడుగా నున్న యెడల దేవశాపమువలనపుత్ర నాశమగును.

సుతే శేనీచసంయుక్తే సుతేనీచస్థితోయది।

జీవదృష్టివిహీనేచ దేవశాపాత్సుతక్షయః॥ ౯॥

తా. పంచమాధిపతి నీచగ్రహముతోఁడను, పంచమమందు నీచగ్రహమువుండి బృహస్పతి దృష్టిలేక వున్న యెడల దేవశాపమువలనపుత్ర నాశమగును.

సుతస్థానాధిపేజీవే శనిరాహు యుతేక్షితే।

శత్రుక్షేత్రగతేవాపి దేవశాపాత్సుతక్షయమ్॥ ౧౦॥

తా. బృహస్పతిపంచమాధిపతియై శనిరాహువులతోఁజేరిగాని జూడబడిగానియుండినను, అథవా శత్రుస్థానమందు వుండినను, దేవశాపమువలన పుత్రనాశమగును.

జాతంజాతంవినాశస్స్యా స్నదీర్ఘాయుశ్చసూనవః।

తద్దోషపరిహారంతే [illegible] శృణుపార్వతి॥ ౧౧॥

తా. పైనచెప్పిన తెజ [illegible] ఁబులున్న యెడల ప్రతిగర్భమందును, జనించిన శిశువులు [illegible] ంతులుగా మృతిబొందుదురు. గావున, నీదోష పరిహా [illegible] తెలిపెద వినుము పార్వతీ, [illegible] ని పరమేశ్వరుండిట్లు:

దేవశాపనివారక శివపూజాక్రమః.

జలస్థం సికతం హృత్వా, పార్థివం లింగముత్తమం ।
గణేశసహితం కృత్వా పూజయిత్వా యథావిధి॥ ౧౩॥

తా. జలమందు వుండెడు యిసుకను కొనివచ్చి సుందరముగా గణపతిని పార్థివలింగమును జేసి క్రమముగ పూజింపవలయును.

ధ్యానాదిపూజాం నియమేన కృత్వా సమ్యక్సుపూతేన జలేన బిల్వైః । సంప్రార్థ్య దేవేశమనన్యభక్త్యా త్వబ్దత్రయం చాక్షర పంచకైస్తు ॥ ౧౩ ॥ సద్యోజాతాదిమంత్రైశ్చ పూజయేద్వృషవాహం శివం । పార్థివం కురుతే యస్తు సపుత్రం లభతే ధ్రువమ్॥

తా. పరిశుద్ధమైన జలముచేతను, బిల్వదళములచేతను, సద్యోజాతమంత్రములచేతను పంచాక్షరీమంత్రముచేతను, భక్తిచే ధ్యానాదిషోడశోపచారపూజను ప్రతిదినము జేయుచు యిదేతీరున మూడుసంవత్సరములు పార్థివపూజ చేసినయెడల నిశ్చయముగా సుపుత్రుడు గలుగును.

త్రివర్షపూజనాచ్ఛంభో రాయుష్మంతం సుతం లభేత్ ।
దేవశాపాద్విముచ్యేత శంకరారాధనాద్భువి॥ ౧౫॥

తా. మూడుసంవత్సరములు శివపూజ చేసినయెడల దేవశాపము నివృత్తియై ఆయుష్మంతుడగు పుత్రుండు గలుగును.

త్రివర్షాంతే తి భక్త్యా తు లింగదానం కరోతి చేత్ ।
సద్యోముచ్యేత పాపాత్తు జన్మాంతరకృతాద్భృశాత్॥ ౧౬॥

తా. మూడుసంవత్సరముల కనంతరము భక్తిచే లింగదానమును జేసినయెడల జన్మాంతరమునందు జేసిన పాపమంతయు తత్క్షణమందు నివృత్తియగును.

శివశాపనివారక లింగదానక్రమః.

లింగం — పూజా వ్యర్థా భవతి పార్వతీ ।
శివలిం — స్యామి పుత్రాయుష్యవివృద్ధయే॥ ౧౭॥
దానే — భోతేన పుత్రసహ్యాయురాపి దేహిమే ।

ఇతిదత్వాశివంలింగం పంచాక్షరపురస్సరమ్॥
బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా దాయుష్మంతం సుతంలభేత్।

తా. ఓపార్వతీ! లింగదానమును జేయక పూజ జేసినయెడల జేసినపూజనిష్ఫలమగును. గావున ఓపరమేశ్వరుఁడా! పుత్రునికి ఆయురభివృద్ధియగుటకు లింగదానము చేసెద. ఈదానముచే నీవు సంతుష్టుఁడై నా పుత్రునకాయుస్సు కలుగజేయుము. అనే అర్థముగలపైన వ్రాసియుండెడు పురాణమంత్రమును పంచాక్షరమంత్రముతోడ నుచ్చరించి బ్రాహ్మణునకు లింగదానమును జేసి బ్రాహ్మణసమారాధనము నాచరించిన యెడల ఆయుష్మంతుఁడగు పుత్రుడులభించును.

ఇత్యుమామహేశ్వరసంవాదే సంతానదీపికాయాం
దేవశాపవిమోచనవిధిర్నామ అష్టమోధ్యాయః,

నవమాధ్యాయ ప్రారంభః.
శత్రుదోషలక్షణ ప్రతిపాదకః.
శత్రుశాపాత్పుత్రనాశ యోగః.

అథాతస్సంప్రవక్ష్యామి రిపుదోషాత్సుతక్షయమ్।
సుతేశేభౌమసంయుక్తే రిపునాథయుతేపి వా॥
శుభైరవీక్షితేవింద్యా ద్రిపుదోషాత్సుతక్షయః॥

తా. అనంతరము శత్రుదోషమువలన పుత్రనాశమగు తెఱఁగుఁ దెలిపెద వినుము పార్వతీ, పంచమాధిపతి కుజునితోఁ చేరి షష్ఠాధిపతితోఁ జేరిగాని, జూడఁబడిగానివుండి శుభగ్రహములచేఁ జూడఁబడక యున్న యెడల శత్రుదోషమువలన పుత్రనాశమగునని దెలియవలయును.

పంచమేభౌమసంయుక్తే త్వరినాథయుతేథవా।
శుభైరవీక్షితేవింద్యా ద్రిపుదోషాత్సుతక్షయః॥

తా. పంచమమందు కుజుండుగాని షష్ఠాధిపతిగా [illegible] భగ్రహాములచేఁ జూడఁబడకయున్నయెడల శత్రుదోషమువల [illegible] శమగు [illegible]ని దెలియవలయును.

జీవేజాయాస్థితేవాపి శత్రుయుక్తేథవీక్షితే ।
పాపగ్రహేణసంద్రృష్టేశత్రుశాపాత్సుతక్షయః॥

తా. బృహస్పతి సప్తమమందుగాని, శత్రుగ్రహముతోఁ జేరిగాని, జూడఁబడిగానివుండి పాపగ్రహముచేఁ జూడఁబడుచున్న యెడల శత్రు శాపమువలన పుత్రనాశము గలుగును.

శత్రుస్థానంగతేజీవే సుతేశేనిధనంగతే ।
చంద్రేపాపసమాయుక్తే శత్రుశాపాత్సుతక్షయః॥

తా. బృహస్పతి షష్ఠమందును, పంచమాధిపతి సప్తమమందును, చంద్రుఁడు పాపగ్రహముతోఁ జేరియును వున్న యెడల శత్రుశాపమువలన పుత్రనాశమగును.

సుతేశేనిధనేభౌమే చంద్రాత్పాపసమన్వితే ।
కారకేరిఃఫరాశిస్థే శత్రుశాపం వదంతితమ్॥

తా. పంచమాధిపతి అష్టమమందును, కుజుఁడు చంద్రునికి ద్వాదశమందును పుత్రకారకుఁడు లగ్నమునకు ద్వాదశమందును వున్న యెడల శత్రుశాపమని జెప్పుదురు.

సుతేశేవ్యయగేసౌమ్యే శుక్రేవాసూర్యసంయుతే ।
పాపగ్రహేణసంద్రృష్టే శత్రుశాపాత్సుతక్షయః॥ ౬॥

తా. పంచమాధిపతి ద్వాదశమందును, బుధుఁడుగాని, శుక్రుఁడుగాని సూర్యునితోఁ జేరి పాపగ్రహముచేఁ జూడఁబడుచుండినయెడల శత్రుశాపమువలన పుత్రనాశమగును.

మందేసుఖేవ్యయేరాహౌ జీవయుక్తేథవాశశీ ।
పంచమాధిపతౌరంధ్రే కామేశేరిపురాశిగే॥ ౭॥

శ[illegible]పకేంద్రే కర్మేశేలగ్నవిత్తగే ।
వి[illegible]స్థే రిపుదోషాత్సుతక్షయః॥ ౮॥

తా. [illegible] మ శుభగ్రహమును, చంద్రుఁడు బృహస్పతితో దశ,
పంచమా[illegible] ష్టమమందును, సప్తమాధిపతిషష్ఠమందును, షష్ఠాధి
[illegible] సమునకశములలో నొకస్థానమందును, దశమా

పతిలగ్నమునకు ద్వితీయమందును, ద్వితీయాధిపతిదశమమందును వున్న యెడల శత్రుశాపమువలన పుత్రనాశమగును.

శామే వ్యాప్నిని శానాథే చంద్రాత్కార్మగతే గురౌ ।
సుతేశే బలహీనేచ రిపుదోషాత్సుతక్షయః ॥ ౯ ॥

తా. సప్తమమందుగాని, దశమమందుగాని చంద్రుడును, చంద్రునికి దశమమందు బృహస్పతియును, పంచమాధిపతి బలహీనుడుగాను వున్న యెడల శత్రుదోషమువలన పుత్రనాశమగును.

జీవే ర్కాంశసమాయుక్తే చంద్రేపాపనిరీక్షితే ।
శత్రుస్థానాధిపేక్లీబే శత్రుశాపాత్సుతక్షయః ॥ ౧౦ ॥

తా. బృహస్పతి సూర్యునితోడను, చంద్రుడు పాపగ్రహముచే జూడబడుచును, అధిపతి నపుంసకుడుగాను వున్న యెడల శత్రునాశమువలన పుత్రనాశమగును.

శత్రునాశనివారకదుర్గాపూజాక్రమః.

తద్దోషపరిహారార్థం దుర్గాదేవీంప్రపూజయేత్ ।
తస్యాదేవ్యాః ప్రసాదేన ఆయుష్మంతం సుతంలభేత్ ॥ ౧౧ ॥

తా. ఆదోషనివారణముకొరకు దుర్గాదేవినిఁ బూజించినయెడల ఆ దుర్గాదేవి ప్రసాదమువలన ఆయుష్మంతుడగు పుత్రుడులభించును.

తచ్ఛ్రుత్వాశివవాక్యంసా పునఃపప్రచ్ఛశంకరమ్ ।
పూజావిధించమేబ్రూహి దుర్గాదేవ్యాయథావిధి ॥ ౧౨ ॥

తా. ఆపరమేశ్వరునివచనము నాకర్ణించి పార్వతి దుర్గాపూజావిధానమును క్రమముగ దెలుపమని మరల శంకరుని ప్రశ్నజేసెను.

శంకరస్తువచశ్శ్రుత్వా దేవ్యా ఉక్తంతతో బ్రవీత్ ।
ఆదిశక్తింపరాందుర్గాం పుత్రార్థం పూజయేదితి ॥
అచిరాల్లభతేపుత్రం ఆయుష్మంతంతతోనఘే ।

తా. పార్వతిచేఁ జెప్పఁబడిన వచనము నాకర్ణిం ... శ్వరుఁడు ఆదిశక్తియైన పరాదుర్గను బూజించినయెడల ... ంతుఁడగు పుత్రుఁడు శీఘ్రముగా లభించునని ...

దుర్గామంత్రానుష్ఠానక్రమః.

దుర్గాసూక్తేనమంత్రేణ ధ్యానాదిచయథాక్రమమ్ ।
షోడశైరుపచారైశ్చ ప్రతిసూక్తం పునఃపునః॥
పూజాయాంతే మూలమంత్రంచ జపేత్పుత్రార్థమేవచ॥

తా. దుర్గాసూక్తమంత్రములచే ధ్యానాదిషోడశోపచారములనాచరించి పూజానంతరమున సంతానముకొరకు దుర్గామూలమంత్రమును జపించవలయును.

మంత్రస్యాస్యమహాభాగే హయగ్రీవో ఋషిస్తథా ।
అనుష్టుప్ఛంద ఇత్యుక్త్వా శ్రీదుర్గా దేవతేతిచ॥
బీజంక్లామితిక్లీంశక్తిః క్లూంచకీలకమిత్యపి ।
వినియోగోథపుత్రార్థం దీర్ఘాయుష్యాభివృద్ధయే॥
క్లామిత్యాదికరన్యాస మంగన్యాసం తథైవచ॥

తా. ఈదుర్గామంత్రమునకు హయగ్రీవుడు ఋషియు, అనుష్టుప్ఛందస్సు, శ్రీదుర్గాదేవిదేవతయు, క్లాం - అనునది బీజము - క్లీం అనునది శక్తియు, క్లూం అనునది కీలకము, పుత్రదీర్ఘాయుష్యాభివృద్ధికొరకు జపించెదనని వినియోగము, క్లాం క్లీం - అను బీజాక్షరములచే క్రమముగ అంగన్యాసకరన్యాసములనుఁ జేయవలయును.

మాతస్త్వంతు త్రిమూర్తీనాం పదమాపరమేశ్వరీ ।
మహిషధ్వంసినీదుర్గే మమపాపంవ్యపోహయ॥
శత్రుశాపంనివార్యత్వం జన్మాంతరకృతంహ్యఘం ।
దీర్ఘాయుర్మమపుత్రస్య దేహిదుర్గే ప్రసీదమే॥ ౧౮॥

తా. త్రిమూర్తులకు నధికారులై మహిషాసురమర్దనివైన ఓదుర్గాదేవీ! బహుజన్మములయందు నేను చేసియుండెడి పాపమును, శత్రుశాపమును నివారణముజేసి ప్రసన్నురాలై నాపుత్రునకు దీర్ఘాయుష్యమునే గలుగజేయుము.

ఇతిధ్యాత్వామూలమంత్రం జపేత్సంఖ్యాపురస్సరమ్ ।
గాయత్రీసహితంమంత్రం దుర్గాదేవ్యాస్తుయుగ్మతః॥ ౧౯॥

జపేత్షోడశసాహస్రం తర్పణం హోమమేవచ ।
భోజనం బ్రాహ్మణానాంచ దశాంశక్రమతోయజేత్ ॥ ౫౦॥

తా. పైన వ్రాసియుండెడి అర్థముగల రెండు శ్లోకములచే ధ్యానముజేసి దుర్గాగాయత్రీసహితముగ దుర్గాయామూలమంత్రమును క్రమముగ పదియారువేలు జపముచేసి జపమునకు దశాంశాధికముగ తర్పణమును తర్పణమునకు దశాంశాధికముగ మూలమంత్రహోమమును హోమమునకు దశాంశాధికముగ బ్రాహ్మణసమారాధమునుం జేయవలయును.

దుర్గాయంత్రదానం.

దుర్గాయంత్రం బ్రాహ్మణాయ దద్యాచ్చేదనఘేప్రియే ।
దీర్ఘాయుష్మంసుతంలబ్ధ్వా మోదతేభువిమానవః ॥ ౫౧॥

తా. అనంతరమున దుర్గాయంత్రమును బ్రాహ్మణునకు దానమిచ్చిన యెడల దీర్ఘాయుష్మంతుడగుపుత్రునిబొంది మనుజుడు సుఖము నొందునని పరమేశ్వరుఁడుపార్వతికియానతిచ్చెను. మూలమంత్రము, ఓం-శ్రీం హ్రీం-క్లీం-దుర్గాయైనమస్స్వాహా॥గాయత్రీ॥ కాత్యాయనాయవిద్మహే కన్యకుమారిధీమహీ - తన్నోదుర్గిః ప్రచోదయాత్ ॥

ఇత్యుమామహేశ్వరసంవాదే సంతానదీపికాయాం
రిపుదోషపరిహారోనామ నవమోధ్యాయః.



దశమాధ్యాయప్రారంభః.

విష్ణుశాపలక్షణ ప్రతిపాదకః.

అథాతస్సంప్రవక్ష్యామి విష్ణుదోషాత్సుతక్షయమ్ ।
శృణుసావ్యమనాదేవి దోషాన్ జాతకసంభవాన్ ॥
జన్మకాలేగ్రహాణాంచ పుత్రక్షయకరంఫలమ్ ।

తా. అనంతరము విష్ణుశాపమువలన పుత్రనాశమగు లక్షణములదెలిపెద సావధానచిత్తురాలైవినుము పార్వతీ, జన్మకాలమందుజాతకమందుండు గ్రహమువలన గలిగెడి పుత్రనాశయోగఫలమును విశదపరచెదనని పరమేశ్వరుం డిట్లనియె.

లగ్నాత్పంచమగేసోమే చంద్రాత్పంచమగేబుధే।
నవమాదౌస్థితేవాపి విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. లగ్నమునకు పంచమమున చంద్రుఁడును, చంద్రునికి పంచమ నవమాదులయందుగాని బుధుఁడును వున్న యెడల విష్ణుశాపమువలనపుత్రనాశమగునని దెలియవలయును.

కృతంపూర్వభవేవిష్ణో రాలయస్య విఘట్టనమ్।
తత్పాపాత్పంచమేసౌమ్యే స్థితేచంద్రాత్తథైవహి।
విష్ణుశాపమితిప్రోక్తం సుతక్షయకరంనృణామ్॥

తా. పూర్వజన్మమునందు విష్ణుదేవాలయమును ధ్వంసముచేసిన పాపమువలన జన్మకాలమందు చంద్రునికిపంచమమందు బుధుఁడు జేరియుండును. ఇట్లు చంద్రునికి పంచమమందు బుధుఁడు చేరియుండిన విష్ణుశాపమనబడును. ఈవిష్ణుశాపము జనులకు సంతాననాశమునుగలుగజేసును.

నవమేశశిజేక్రూర యుక్తేపాప నిరీక్షితే।
కారకేబలహీనేచ విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. బుధుఁడు పాపగ్రహముతోచేరి పాపగ్రహముచేఁ జూడఁబడి నవమమునందును పుత్రకారకుఁడు బలహీనుఁడుగాను వున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

పంచధావిష్ణుశాపంచ కులధ్వంస కరంపరమ్।
బ్రహ్మస్వాహరణంచైవ తథామఖవిఘాతనమ్॥
విష్ణుస్వాహరణంచైవ తిలదాన ప్రతిగ్రహమ్।
ఏతేపంచమహాదోషా సుతక్షయకరాఃప్రియే॥

తా. విష్ణుశాపము, విష్ణుదేవాలయ ధ్వంసమని, బ్రాహ్మణద్రవ్యాపహారమని, యజ్ఞవిఘాతమని, విష్ణుద్రవ్యాపహారమని, తిలదానప్రతిగ్రహమని, ఐదువిధములై యుండును. ఈ ఐదువిధములైన విష్ణుశాపము వంశనాశమును జేసును.

లగ్నాత్పంచమగేమందే బుధయుక్తేవ్యయేగురౌ।
శామేశేరిపుశేజౌమే విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. శని బుధునితోఁ జేరి లగ్నమునకు పంచమమందును ద్వాదశమందును బృహస్పతియును, కుజుడు సప్తమాధిపతియై షష్ఠమందును వున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

లగ్నాత్సుఖగతేవాపి సౌమ్యేభ్యాఽబ్ధి గురౌశుభే।

మాహేయేసహితేవాపి విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. లగ్నమునకు చతుర్థమునబుధుడును, గురువు దశమమందును కుజుడు ఏకాదశమందునువున్న యెడల విష్ణుశాపమువలనపుత్రనాశమగును.

దుశ్చిక్యేతసుతాధీశే తదీశేఽపురంధ్రిగే।

కారకేపాపమధ్యస్థే విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. పంచమాధిపతి తృతీయమందును, తృతీయాధిపతి అష్టమద్వాదశములలో నెక్కడనైనను, పుత్రకారకుడు పాపగ్రహమధ్యమందును వున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

సుతేశేకామరాశిస్థే కామేశేకామరాశిగే।

చంద్రాద్వాసంస్థితేయస్య తస్యవిష్ణుకృతంఫలమ్॥

తా. పంచమాధిపతి సప్తమమందును, సప్తమాధిపతి సప్తమమందుగాని, చంద్రునికి సప్తమమందుగాని వున్న యెడల అజాతకునిని విష్ణువు సంతానవిఘ్నమునుఁ జేసియుండును.

రోగస్థానంగతేక్రూరే పుత్రపేనయుతేక్షితే।

జాయాయాఃఋతుకాలేచ కుక్షిరోగోభవేత్తదా॥

తా. పాపగ్రహము పంచమాధిపతితోఁ జేరి అథవా జూడబడి అష్టమమందుండినయెడల ఋతుకాలమందు జాతకుని భార్యకు కడుపు శూలగలుగును.

జాయాస్థానంగతేభౌమే గురుయుక్తేథవాభృగౌ।

చంద్రేతుపాపాన్నిధనే క్వచిత్స్రావో భవిష్యతి॥

తా. కుజుడు సప్తమమందు వుండినను, అథవా గురువు శుక్రునితో గూడియున్న, చంద్రుడు ద్వాదశమునకు అష్టమమందును వున్న యెడల ఒకానొకపుడు గర్భస్రావమగును.

పుత్రస్థానాధిపే సూర్యే కామేవ్యాయర్బ్న వ్యయంగతే।
కారకే బలహీనేచ విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. సూర్యుడు పంచమాధిపతియై సప్తమద్వాదశములలో నెక్కడనై నను వుండి పుత్రకారకుడు బలహీనుఁడుగా వున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థానాధిపే చంద్రే వ్యయేశేన యుతేక్షితే।
కారకే రంధ్రరిప్ఫస్థే విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. చంద్రుడు పంచమాధిపతియై ద్వాదశస్థానాధిపతితోఁ జేరిగాని జూడబడిగాని వుండి పుత్రకారకుఁడు అష్టమమందుగాని, ద్వాదశమందుగాని వున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థానాధిపే భౌమే రంధ్రనాథ యుతేక్షితే।
కారకే నీచరాశిస్థే విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. కుజుడు పంచమాధిపతియై అష్టమాధిపతితోఁ జేరిగాని జూడఁబడిగాని వుండి పుత్రకారకుఁడు నీచస్థానమందు వుండిన యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థానాధిపే సౌమ్యే భౌమయుక్తే వ్యయంగతే।
లాభే ధర్మే ధనాకేంద్రే విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. బుధుఁడు పంచమాధిపతియై కుజునితోఁ జేరి ద్వాదశమందుగాని, ఏకాదశమందుగాని, నవమమందుగాని లగ్న, చతుర్థ, సప్తమదశమములయందుగాని వున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థానాధిపే జీవే శుక్రయుక్తే రిసంస్థితే।
త్రికోణే వాథ కేంద్రే వా విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. బృహస్పతి పంచమాధిపతియై శుక్రునితోఁ జేరి షష్ఠమందుగాని పంచమనవమములయందుగాని, లగ్న, చతుర్థ, సప్తమ, దశమములయందుగాని వున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థానాధిపే శుక్రే రాహుభౌమయుతేక్షితే।
[illegible] విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. శుక్రుడు పంచమాధిపతియై కుజరాహువులతోఁ జేరిగాని,జూడ బడిగానివుండి పంచమమందు శుభగ్రహములు లేకున్న యెడల విష్ణుశాపమువలన పుత్రనాశమని దెలియవలయును.

పుత్రస్థానాధిపేమందే కేతుభౌమ యుతేక్షితే।
రిపుయుక్తేథవాక్రూరే విష్ణుశాపాత్సుతక్షయః॥

తా. శని పంచమాధిపతియై కుజకేతువులతోఁ జేరిగాని జూడఁబడిగానివుండి శత్రుస్థానమందుగాని, అథవా పాపగ్రహారాశియందుగాని వున్నయెడల విష్ణుశాపమువలన పుత్రనాశమని దెలియవలయును.

సుతనాథేబలైర్హీనే కారకే దుర్బలేపిచ।
చంద్రాదాద్వాబలహీనేచ విష్ణుశాపంవదంతితమ్॥

తా. లగ్నమునకుగాని, చంద్రలగ్నమునకుగాని, పంచమాధిపతియైనగ్రహము బలహీనుఁడై పుత్రకారకుఁడు బలహీనుఁడుగా వున్నయెడల విష్ణుశాపమని జెప్పుదురు.

విష్ణుశాపఫలందేవి శృణుష్వావ్యమనాఃప్రియే।
షణ్మాసాద్గర్భపతనం భవిష్యతిక్వచిత్క్వచిత్॥ ౫౦॥

తా. విష్ణుశాపఫలమును దెలిపెద సావధానచిత్తురాలైవినుము పార్వతీ, ఒకానొకప్పుడు ఆరుమాసములకు గర్భముదిగిపోవును.

ఆయుహీనంగర్భజాతం వత్సరాన్మరణంశిశోః।
జాతంజాతంవినాశంచ పంచాబ్దాన్మరణంశిశోః॥

తా. ఒకానొకసమయమున శిశువు ఆయుస్సు హీనమైనదై ఒకసంవత్సరములో మృతిబొందును. అదేలాగునపుట్టిన శిశువులు ఆయుస్సులేక మరణమునొందును. ఇదియునుంగాక ఐదు సంవత్సరముల శిశువు గూడ వినాశమగుచుండును.

విష్ణుశాపపరిహారోపాయః.

క్వచిత్క్వచిన్నవాబ్దాంతు మరణంచభవిష్యతి।
ఇత్యుక్త్వాపరమప్రీతో భగవాన్వృషభధ్వజః॥
తద్దోషపరిహారాథేణాం ప్రాయశ్చిత్తముపాచహః॥

తా. ఒకానొకప్పుడు తొమ్మిది సంవత్సరముల శిశువునకుగూడ మరణము గలుగునని వృషభవాహనుడైన శంకరుఁడు సంతుష్టుడై అవిష్ణు శాపపరిహారమగుటకు ప్రాయశ్చిత్తమును బలికెను.

విష్ణోశ్శాపపరీహారం శృణుపుత్రవివర్ధనం।
గోప్యంసర్వేషులోకేషు నృణామపిచపుత్రప్రదమ్॥

తా. సంతానాభివృద్ధి గలుగజేసెడి విష్ణుశాప పరిహారోపాయమును దెలిపెదవినుము. ఈపరిహారోపాయము సమస్తలోకములయందు గోప్యముగాను మనుజులకును పుత్రప్రదమైయుండును.

శ్రీకృష్ణమంత్రంజప్తవ్యం సాంగోపాంగంయథావిధి।
కృష్ణయంత్రంతుసంపూజ్య యంత్రదానంకరోతిచేత్॥
కృష్ణశాపాద్విముచ్యేత లభేద్దీర్ఘాయుషంసుతం।
శంభోస్తువచనంశ్రుత్వా పునఃప్రప్రచ్ఛసానఘా॥ ౨౫॥

తా. విధ్యుక్తప్రకారము అంగోపాంగసహితముగ శ్రీకృష్ణమంత్రమును జపించి కృష్ణయంత్రమునుపూజించి యంత్రదానమును జేసినయెడల విష్ణుశాపము చేవిడువబడి దీర్ఘాయుష్మంతుడగుపుత్రునిబొందును. [illegible] శ్వరునివచనము నాకర్ణించి మరల పార్వతిప్రశ్న జేసెను.



కృష్ణమంత్రంకథంశంభో జప్యంకింవావిధిశ్చకః।
కథంయంత్రసమారాధ్యం యంత్రదానంకథంవిభో॥
ప్రతిమాపూజనంకింవా శంసశంభోనమోస్తుతే॥

తా. ఓపరమేశ్వరుడా! కృష్ణమంత్రమును యెట్లు జపించవలయును విధానముయేది, యంత్రపూజను దానమును యెటుల చేయవలయును. ప్రతిమాపూజ నెట్లాచరింపవలయును ఆనతిమ్ము. నేను నీకు నమస్కరించెదను.

దేవ్యాస్తువచసంశ్రుత్వా ప్రోవాచ వచనంపునః।
శృణుదేవిప్రవక్ష్యామి కృష్ణమంత్రం యథావిధి॥

తా. పార్వతివచనమునాకర్ణించి పరమేశ్వరుఁడు కృష్ణమంత్రము [illegible]. దెలిపెదవినుమని యిట్లనెను.

ఆజ్ఞాంకృత్వాతుసంకల్పం సర్వదోషనివృత్తయే।
పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం కరిష్యేకృష్ణపూజనమ్॥
ఇతిసంకల్ప్యవిధివచ్ఛ్రీకృష్ణమంత్రజపంచనైః॥
కృత్వాశ్రీకృష్ణయంత్రంతు ప్రతిమాందారునిర్మితామ్।

తా. సమస్తపాపనివృత్తికొరకును, పుత్రపౌత్రాభివృద్ధికొరకును, శ్రీకృష్ణపూజ జేసెదనని మొదట సంకల్పముజేసి కృష్ణమంత్ర జపానంతరము కృష్ణయంత్రమును మానిచే జేయబడిన కృష్ణవిగ్రహమును ప్రతిదినమును మంత్రములచే బూజించినయెడల దీర్ఘాయుష్మంతుడగు పుత్రుడు గలుగును.

శ్రీకృష్ణయంత్రోద్ధారక్రమః.

ఔదుంబరేభద్రపీఠే విలిఖేత్పుత్రకామ్యయా।
త్రికోణమధ్యేప్రణవం షట్కోణం విలిఖేద్బహిః॥
తద్బహిశ్చాష్టకోణంస్యా ద్భూపురం విలిఖేత్క్రమాత్।
ద్వారేద్వారేమంత్రరాజం లిఖిత్వాయంత్రరాజకమ్॥
మూలమంత్రంలిఖేత్కోణే మధ్యేసాధ్యమనుక్రమాత్।
ఏవంలిఖిత్వాయంత్రంతు నవనీతేనలేపయేత్॥
యంత్రంస్పృష్ట్వాజపేన్మంత్రం పుత్రకామోదినేదినే।
మండలాంతేలభేత్పుత్రం కృష్ణయంత్రంప్రపూజనాత్॥

తా. రమ్యమైన అత్తిమానిపీఠమునత్రికోణమునువ్రాసి తన్మధ్యమందు ఓంకారమునువ్రాసి అనంతరము షట్కోణమును అష్టకోణమునుభూపురమునువ్రాసి ప్రతిద్వారమందును యంత్రరాజైన మంత్రరాజమును, కోణములయందుమూలమంత్రమును సాధ్యనామమునువ్రాసి పూర్ణమైన యంత్రమునకు నవనీతమును లేపనజేసి పుత్రకాముడగువాడు హస్తముచే యంత్రమును స్పృశించుకొని మూలమంత్రమును జపించవలయును. ఇట్లు వొకమండలము కృష్ణయంత్రపూజను మంత్రజపమును జేసినయెడల పుత్రుఁడు గలుగును.

సంతానార్థం శ్రీకృష్ణప్రతిమాపూజాక్రమః.

[illegible]

శ్రీవృక్షదారుసంభూతాం శిల్పినానిర్మితాంశుభామ్॥
బాలరూపసమాయుక్తాం శుభలగ్నే సునిర్మితామ్॥
ప్రతిమాంపూజయేద్యస్తు సలభేత్పుత్రముత్తమమ్॥

తా. సంతానాభివృద్ధికొరకు శ్రీకృష్ణప్రతిమను బూజించెడు విధానమునుజెప్పెదవినుము. శుభలగ్నమందు బిల్వకాష్ఠముచే సర్వావయవసుందరముగా శిల్పినిర్మితమైన బాలకృష్ణప్రతిమను పూజించు మనుజుండు యోగ్యుడగు బుత్రునిబొందును.

శ్రీకృష్ణమంత్రానుష్ఠానక్రమః.

పౌరుషేణచసూక్తేన ఋగ్భిష్షోడశభిఃక్రమాత్।
ధ్యానమావాహనంచైవ ఆసనంపాద్యమేవచ॥
అర్ఘ్యమాచమనంస్నానం వస్త్రంయజ్ఞోపవీతకం।
గంధంపుష్పంతథాధూపం దీపంనైవేద్యమేవచ॥
తాంబూలమంత్రపుష్పంచ నీరాజనమథైవచ।
ప్రదక్షిణంనమస్కారం ప్రార్థనాంచయథాక్రమం।
ఋగ్భిష్షోడశభిఃకృత్వా మూలమంత్రం జపేత్తతః॥ ౩౮॥

తా. పురుషసూక్తసంబంధములగుపదియారుమంత్రములచే ధ్యానము ఆవాహనము, ఆసనము,పాద్యము,అర్ఘ్యము,ఆచమనము, స్నానము, వస్త్రము,యజ్ఞోపవీతము,గంధము,పుష్పము,ధూపము, దీపము,నైవేద్యము,తాంబూలము, నీరాజనము,ప్రదక్షిణము, నమస్కారము, ప్రార్థనము, అనియెడి షోడశోపచారపూజనుక్రమముగాజేసి తుదను కృష్ణమంత్రమును జపించవలయును.

దేవకీసుతగోవింద వాసుదేవజగత్పతే।
దేహిమేతనయంకృష్ణ త్వామహంశరణంగతః॥
ఏతన్మంత్రంజపేద్యస్తు సలభేత్పుత్రముత్తమమ్॥

తా. దేవకీపుత్రుడైన గోవులనుహర్షమునొందించువాడైన వసుదేవ జగత్పతీ శ్రీకృష్ణుడా! నన్ను శరణాగతునిగా బొందియుండెదను.

నాకుఉత్తముడగు పుత్రుని గలుగజేయుమను అర్థముగల నీమంత్ర
మును జపించుమనుజుడు ఉత్తముడగు పుత్రునిబొందును.

అస్య శ్రీకృష్ణమంత్రస్య ఋషిర్నారద ఉచ్యతే।
ఛందోనుష్టుప్తథా ప్రోక్తో భగవాన్ దేవకీసుతః॥
కృష్ణప్రసాదసిద్ధ్యర్థే వినియోగస్సుతార్థదః।
క్లాంక్లీంక్లూమితిబీజంతు శక్తిఃకీలకముచ్యతే।
దేవకీసుతగోవింద వాసుదేవజగత్పతే।
దేహిమేతనయంకృష్ణ త్వామహం శరణంగతః॥
మూలమంత్రేణసంయుక్తం క్లామిత్యాదిషడక్షరైః।
అంగన్యాసకరన్యాసం కృత్వాధ్యానమతఃపరమ్॥
పంచోపచారపూజాంచ కృత్వాతు విధివత్తతః।
వైకుంఠాదాగతంకృష్ణం రథస్థంకరుణానిధిమ్॥
కిరీటిసారథింపుత్ర మానయంతం జగత్పతిం।
రథస్థపుత్రమాదాయ గురవేవైదికాయచ॥
అర్పయంతంసుతార్థాంతం ధ్యాయేదచ్యుతంసుధీ।
శంఖంచక్రంగదాంపద్మం ధారయంతంజగత్పతిమ్॥
అంకేశయానందేవక్యా స్సుముఖంమందిరేశుభే।
ఏవంరూపంబాలకృష్ణం భావయేదచ్యుతంసుధీః।
ఇతిధ్యాత్వాతతోమంత్రం జపేచ్ఛనియతశ్శుచిః॥

తా. ఈశ్రీకృష్ణమంత్రమునకు నారదముని ఋషియు, అనుష్టుప్ఛందస్సు-మ
హైశ్వర్యసంపన్నుడగు శ్రీకృష్ణుడు దేవతయు, క్లాం-క్లీం-క్లూం అనుఅక్షర
ములు బీజశక్తికీలకములు, శ్రీకృష్ణప్రసాదసిద్ధికొరకును, సంతానాభివృద్ధి
కొరకునుజపించెదననివినియోగము క్లాం-క్లీం-క్లూం-క్లైం-క్లౌం-క్లః అ
నుషడక్షరములతోఁజేరిన దేవకీసుతగోవిందమనుమూలమంత్రముచే అం
గన్యాసకరన్యాసమును జేసి, రథమునగూర్చుండి వైకుంఠమునుండివచ్చు
వాడును, కరుణాసముద్రుఁడును, అర్జునసారథియును, గురుపుత్రునితొని
వచ్చుచున్నవాడును, జగన్నాథుఁడును రథమందునన [illegible]

లచేనత్తి వేదశాస్త్రసంపన్నుడగు గురువు నర్పించుచున్న వాడును, నా శరహితుడును, శంఖచక్రగదాపద్మములను ధరించినవాడును, మంగళక రమగు గృహమందు దేవకీదేవితొడయందు శయనించియున్న వాడును,సు ముఖుడునునైన శ్రీ బాలకృష్ణుని ధ్యానము జేసెదనను అర్థముగల నీ ధ్యానశ్లోకములనుపఠించి విధ్యుక్త ప్రకారముగ పంచపూజనాచరించి పరి శుద్ధుడును నిశ్చలచిత్తుడునునై మూలమంత్రమును జపించవలయును.

శ్రీకృష్ణప్రతిమాదానక్రమః.

జపాంతేచపునర్ధ్యానం ప్రార్థయేదచ్యుతంపునః।
దేవదేవజగన్నాథ భక్తానామభయప్రద॥
నివార్యమమపాపాని పుత్రంమేదేహి కేశవ।
ఏవంకృత్వామండలాంతే ప్రతిమాం వేదపారగే॥
వస్త్రాలంకారసంయుక్తాం దద్యాత్తాందక్షిణాయుతా।
శ్రీకృష్ణప్రతిమాందాస్యే వంధ్యాదోషనివృత్తయే।
దానేనానేనసుప్రీతో జీవపుత్రంచదేహిమే॥

తా. జపానంతరమున పునఃధ్యానశ్లోకమునుపఠించి, దేవదేవుడును, జగ న్నాయకుడును, భక్తాభయప్రదుడునైన ఓ శ్రీకృష్ణుడా! నాపాపముల ని వారించి పుత్రునిగలుగ జేయుమను అర్థముగల దేవదేవజగన్నాథ యను శ్లోకముచే భగవంతుని ప్రార్థన జేయవలయును. ఇదేలాగున ప్రకమం డలము జేసి, మండలానంతరమున వంధ్యాదోషనివృత్తికొరకు శ్రీకృష్ణప్ర తిమనుదానము జేసి, ఈదానముచేసుప్రీతుడై ఆయుష్మండగు పుత్రుని నాకు గలుగజేయుమను అర్థముగల శ్రీకృష్ణప్రతిమాందాస్యే అనుశ్లోక మునుపఠించి వస్త్రాలంకారదక్షిణలతోఁ చేరిన శ్రీకృష్ణప్రతిమను, వేదవే దాంగపారగుడగు బ్రాహ్మణునికొరకు దానముచేయవలయును.

వంధ్యాదోషభేదాజ్జపతారతమ్యం.

కాకవంధ్యాసమాయుక్తో జపేత్పంచసహస్రకం।
కదళీవంధ్యయాయుక్తో దశసాహస్రికంజపేత్॥
షోడశగర్భయుతో వాతో జపేదింకశతసాహస్రికమ్।

మృతప్రజాసమాయుక్తో జపేత్త్రింశత్సహస్రకమ్॥
అప్రజావంధ్యయాయుక్తో జపేత్త్రింశత్సహస్రకమ్।
దశాంశైకంతర్పణంచతద్దశాంశైకమాహుతిమ్॥

హోమబ్రాహ్మణభోజనక్రమః.

బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా త్తద్దశాంశైకసంఖ్యయా।
ఏవంకృష్ణంచమభ్యర్చ్య తన్మంత్రంతుజపేత్సదా॥
అచిరాల్లభతేపుత్రం దీర్ఘాయుష్మంతముత్తమం।
ఇదంతుగిరిజేనిత్యం గోపనీయంప్రయత్నతః॥

తా. కాకవంధ్యాదోషయుక్తుఁడగు మనుజుడు ఈశ్రీకృష్ణమంత్రమును ఐదువేలుజపించవలయును. కదళీవంధ్యాదోషయుతుఁడుపదివేలును, గర్భస్రావదోషయుక్తుఁడు యిరువదివేలును, మృతసంతానుడగుమనుజుడుముప్పదివేలును, సంతానహీనుఁడగుమనుజుడుముప్పదివేలునుజపించి జపమునకుదశాంశాధికతర్పణమును తర్పణమునకు దశాంశాధికహోమమును హోమమునకు దశాంశాధికమైన బ్రాహ్మణసమారాధనమునుచేసి పైనచెప్పినక్రమమున కృష్ణపూజాయంత్రపూజామంత్రజపయంత్రదానములనుచేసినయెడల శీఘ్రముగా దీర్ఘాయుష్మంతుడగు పుత్రుడుగలుగునని పరమేశ్వరుఁడుజెప్పి ఓపార్వతీ ఈజెప్పినకృష్ణమంత్రము మొదలగువాటిని అత్యంతగోప్యముగానుండునట్లుచేయవలయునని యాజ్ఞాపించెను.

శ్రీకృష్ణమూలమంత్రవిధానము.

అస్యశ్రీసంతానగోపాలకృష్ణమహామంత్రస్య- నారదఋషిః-అనుష్టుప్ఛందః-శ్రీసంతానగోపాలకృష్ణోదేవతా, క్లాం-బీజం,క్లీం-శక్తిః, క్లూం-కీలకం, శ్రీసంతానగోపాలకృష్ణప్రీత్యర్థే సంతానార్థే జపేవినియోగః- క్లాం-దేవకీసుత అంగుష్ఠాభ్యాంనమః, క్లీం - గోవిందతర్జనీభ్యాంనమః, క్లూం-వాసుదేవమధ్యమాభ్యాంనమః, క్లైం-జగత్పతే, అనామికాభ్యాంనమః, క్లౌం-దేహిమేతనయంకృష్ణ-కనిష్ఠికాభ్యాంనమః,క్లః-త్వామహంశరణంగతః - కరతలకరపృష్ఠాభ్యాంనమః - ఏవంహృదయాదిన్యాసః॥ భూర్భువస్సువరోమితి దిగ్బంధః॥ [illegible]

ధ్వజాంకరుణానిధిం।కిరీటిసారథింపుత్రమానయంతంజగత్పతిం॥ రథస్థంపుత్రో మాదాయగురవేవైదికాయచ।అర్పయంతంసుతార్థేంతంభావయామ్యా హమచ్యుతం।శంఖంచక్రంగదాంపద్మంధారయంతంజగత్పతిమ్॥ అంకేశ యానందేవక్యాస్సుముఖంమందిరేశుభే। ఏవంరాజంచబాలకృష్ణం భావ యామ్యచ్యుతంసదా॥ ఇతిధ్యాత్వా॥ లమిత్యాదిపంచపూజాంకృత్వా॥ మూలమంత్రః॥ ఓం-శ్రీం-హ్రీం-క్లీం-గ్లాం- దేవకీసుతగోవిందవాసుదేవ జగత్పతే।దేహిమేతనయంకృష్ణత్వామహంశరణంగతః, శ్రీం-హ్రీం-క్లీం- స్వాహా ఇతిజపిత్వా-పునఃహృదయాదిన్యాసంకృత్వా - సమర్పయేత్ - పురశ్చరణవిషయే నారాయణగాయత్ర్యా సహస్రజపంకుర్యాత్॥

ఇతి సంతానదీపికాయాం దశమోధ్యాయః.

ఏకాదశాధ్యాయప్రారంభః.

స్త్రీశాపలక్షణప్రతిపాదకమ్.

అతఃపరంప్రవక్ష్యామి స్త్రీదోషాత్సుతక్షయః।
శృణుష్వగిరిజేప్రీత్యా సమ్యక్సుతవివృద్ధిదమ్॥ ౧॥

తా. అనంతరమున స్త్రీశాపమువలన పుత్రనాశమగు తెరంగెరింగించెద. ప్రీతితో వినుము పార్వతీ, పుత్రవృద్ధియగునని పరమేశ్వరుండిట్లనియె.

స్త్రీశాపాత్పుత్రనాశయోగః.

చంద్రశ్చంద్రజకామస్థే తదీశేరిఃఫరాశిగే।
రిఃఫాధిపేసుతస్థేచ స్త్రీదోషాత్సుతక్షయః॥ ౨॥

తా. చంద్రుఁడు బుధునికి సప్తమమందును, బుధుఁడుండు రాశ్యధిపతి లగ్నమునకు ద్వాదశమందును, ద్వాదశాధిపతి పంచమమందును వున్న యెడల స్త్రీదోషమువలన పుత్రనాశమగును.

మాతృశాపాత్పుత్రనాశయోగాః.

జీవారార్కాస్సుతేశస్త్వేకో చంద్రేణసహసంస్థితః।
క్షామస్థఃకామరాశిశో మాతృశాపాత్సుతక్షయః॥ ౩॥

తా. బృహస్పత్యంగారకశుక్రులలో యెవరైనచంద్రునితోఁ జేరియుండి

సప్తమాధిపతి సప్తమమందే వున్న యెడల మాతృశాపమువలన పుత్ర నాశమగును.

మాతృస్థానాధిపే చంద్రే పుత్రస్థే రాహుసంయుతే।
కారకే కామరాశిస్థే మాతృశాపాత్సుతక్షయః॥ ౪॥

తా. చంద్రుఁడు చతుర్థస్థానాధిపతియై రాహువుతోఁజేరి పంచమమందును, పుత్రకారకుఁడు సప్తమమందును వున్న యెడల మాతృశాపమువలన పుత్రనాశమగును.

సుతస్థానస్థితే మందే చంద్రదృష్టియుతేథవా।
శుక్రేణవాయుతేదృష్టే మాతృశాపాత్సుతక్షయః॥ ౫॥

తా. శనిపంచమస్థానమందుండి చంద్రునితో అథవా శుక్రునితోఁజేరి గాని జూడబడిగానియున్న యెడల మాతృశాపమువలన పుత్రనాశమగును.

శుభేశుభాశుభైర్యుక్తే తదీశేవ్యయరాశిగే।
వ్యయాధీశేసుతస్థేచ స్త్రీదోషాత్సుతక్షయః॥ ౬॥

తా. నవమమందు శుభగ్రహములు పాపగ్రహములు వుండి నవమాధిపతి ద్వాదశమందును, ద్వాదశస్థానాధిపతి పంచమస్థానమందును వున్న యెడల స్త్రీదోషమువలన పుత్రనాశమగును.

పంచమే సౌమ్యసంయుక్తే పంచమేశే స్తరాశిగే।
కారకే స్త్రీగ్రహేరిఃఫే షష్ఠాష్టమసుఖే స్తగే॥ ౭॥
శుభగ్రహాదృశాహీనే నవమేనవమాధిపే।
గురుస్త్రీకోణలాభస్థే మాతృశాపాత్సుతక్షయః॥ ౮॥

తా. పంచమమందుశుభగ్రహమును, పంచమాధిపతి అస్తంగతుడై నప్పటికిన్ని, పుత్రకారకుడు స్త్రీగృహమునగాని ద్వాదశ షష్ఠాష్టమచతుర్థములయందుగాని, అస్తంగతుడై యెక్కడనైనను వుండ నవమాధిపతిశుభదృష్టిలేక నవమమందును, బృహస్పతి పంచ నవమైకాదశములలో నెక్కడనైనను వున్న యెడల మాతృశాపమువలన పుత్రనాశమగును.

సుతస్థిభానుభావస్థే చంద్రేపాపయుతేక్షితే।
గురుదృష్టివిహీనేచ తత్ స్త్రీదోషాద విమంశిః ౯॥

తా. పుత్రస్థానాధిపతి ద్వాదశమందుగాని, చంద్రుడు పాపగ్రహములతోఁజేరి అథవా జూడబడుచుండి గురుదృష్టిలేక వున్నయెడల స్త్రీదోషమని దెలియవలయును.

కామస్థానశశిశుక్రౌచ సుతేశేనయుతేక్షితే ।
కారకేబుధసంయుక్తే స్త్రీదోషంతద్భవిష్యతి॥ ౧౦॥

తా. చంద్రశుక్రులు సప్తమమున పంచమాధిపతితోఁజేరిగాని జూడబడిగానివుండి పుత్రకారకుఁడు బుధునితోఁ జేరివుండినయెడల దానిని స్త్రీదోషమనవలయును.

నవమేగురుసంయుక్తే తదీశేలగ్నరాశిగే ।
లగ్నేశేపంచమస్థేవా మాతృశాపాత్సుతక్షయః॥ ౧౧॥

తా. బృహస్పతి నవమమందును,నవమాధిపతిలగ్నమందును, లగ్నాధిపతిపంచమమందునువున్నయెడలమాతృశాపమువలనపుత్రనాశమగును.

శ్రీమాతృశాపనివారక ప్రాయశ్చిత్తకథనమ్,

తద్దోషపరిహారార్థం ప్రాయశ్చిత్తంశృణుష్వభో ।
పౌరుషేణచసూక్తేన ప్రాయశ్చిత్తంకరోతిచేత్ ॥
ఆయుష్మంతంసుతంలబ్ధ్వా మోదతేభువిమానవః॥

తా. అట్టిమాతృశాపరూపదోషపరిహారమగుప్రాయశ్చిత్తముజెప్పెద వినుము. పురుషసూక్తముచే ప్రాయశ్చిత్తమునాచరించినయెడల మనుజుడు ఆయుష్మంతుఁడగుపుత్రునిబొంది సంతోషమునొందును.

ఇతిశ్రుత్వాశుభంవాక్యం శంకరస్యముఖేరితమ్।
పప్రచ్ఛపార్వతీనాథం మాతృశాపనివారకమ్॥
ప్రాయశ్చిత్తంవిధాతవ్యం కేనవావిధినాహర ।
కస్మిన్దినేచకర్తవ్యం విధింతంబ్రూహిశంకర॥

తా. ఇవ్విధంబున శంకరముఖోద్గతమైన శుభవాక్యమునాకర్ణించి మాతృశాపనివారకమగు ప్రాయశ్చిత్తమునెట్లాచరించవలయును. విధానమ్మునేది యేదినమును జేయవలయును యానతిమ్మని పార్వతి పరమే

ప్రియయాస్త్వేవముక్తస్తు పునః ప్రోవాచ శంకరః ।
పరం దేవి ప్రవక్ష్యామి స్త్రీదోషాత్సుతక్షయః ।
ప్రాయశ్చిత్తం శృణుష్వాద్య గిరిజే సుతవర్ధనమ్॥

తా. ప్రియురాలిచే నీలాగున నడుగబడిన పరమేశ్వరుండు మరియు నిట్లనియె. ఓ పార్వతీ! స్త్రీదోషమువల్లనే పుత్రనాశమగును గావున పుత్రవృద్ధికరమగు ప్రాయశ్చిత్తమును దెలిపించెద వినుము.

చరుహోమక్రమః.

శుక్లపక్షే శుభే వారే శుభనక్షత్రగోచరే ।
ద్వాదశ్యాం పుత్రకామస్తు చరుం కుర్వీత వైష్ణవమ్॥
చరుం పురుషసూక్తేన శ్రపయేత్పుత్రకామ్యయా ।
ప్రాప్నుయాద్వైష్ణవం సూను మచిరాత్సంతతిక్షమమ్॥

తా. పుత్రకాముడగు మనుజుడు శుక్లపక్షమున శుభవారనక్షత్రలగ్నములతోఁ గూడిన ద్వాదశియందు విష్ణువునకు ప్రీతికరమగునట్లు చరువు జేసి పురుషసూక్తముచే హోమము చేసినయెడల శీఘ్రముగా వంశమును నిలుపుటను తగు పుత్రుడు కలుగును

ద్వాదశ్యాం పయసా సమ్యక్ క్షీర్వ్రీహై వైష్ణవం చరుం ।
స్వగృహ్యాగ్నౌ చరుం సమ్యక్ శ్రపయేన్స్నాతశ్శుచిః॥

తా. ద్వాదశినాడు పరిశుద్ధుడై స్నానమును వహించి శ్రీవిష్ణువునకు ప్రీతికరమగుటకు పాలుచే చరువు చేయువలయును.

చరునిర్వాపణం కృత్వా ప్రోక్షణం చ నృసూక్తతః॥
ఋగ్భిష్షోడశభిస్తత్ర హునేత్పురుషసూక్తతః॥

తా. చరువును జేసి పురుషసూక్తముయొక్క పదియారు ఋక్కులచే హోమము జేయవలయును.

అశ్వత్థసమిధాజ్యైశ్చ హునేత్పురుషసూక్తతః ।
చరుహోమం తతః కృత్వా ఋగ్భిష్షోడశభిః క్రమాత్॥ ౫౦॥

తా. అశ్వత్థసమిత్తులు, ఆజ్యము, చరువు వీట్లవల్ల పురుషసూక్తముం
[illegible]

అగ్నేస్తుపురతఃస్థాప్య పర్ణమశ్వత్థసంభవం ।
పత్రేసంపాతమేకైకం నిధాయాహుతిశేషతః ॥
ఆజ్యహోమంతతఃకృత్వా తత్సూక్తేనపునఃపృథక్ ।
సంపాతేష్వాజ్యశేషేణ నిషిచ్యచనృసూక్తతః ॥
స్విష్టకృద్ధోమమంత్రేణ కుర్యాదాజ్యాదిహోమకం ।
స్వగృహ్యోక్తేనమార్గేణ హోమశేషంసమాపయేత్ ॥

తా. అగ్నికిపూర్వభాగమున అశ్వత్థపత్రమునుంచిచరుహోమమును జేయునప్పుడు చర్వాహుతిశేషమును అవశేషించి ఆచరుసంపాతమును పదియారు ఆవర్తులును అశ్వత్థపత్రమునందుంచి పునః పురుషసూక్త షోడశఋక్కులచే ఆజ్యహోమమునుజేసి అదేరాగున ఆజ్యమునవశేషించి ఆసంపాతాజ్యమును చరుసంపాతముతోజేర్చి స్విష్టకృద్ధోమమంత్రముచే స్విష్టకృద్ధోమమునుచేసి తమతమ సూత్రోక్తక్రమమున హోమశేషమును సమాప్తిచేయవలయును.

అశ్వత్థపత్రేసంపాతం పిధాయచ నృసూక్తతః ।
స్పృష్ట్వాదర్భాదినాపత్నీం జపేత్తత్సూక్తకంపునః ॥ ౨౪ ॥
తత్సంపాతంపృథగ్జాతైః ప్రత్యృచంప్రాశయేత్క్రమాత్ ।
పత్నీంతేనైవపర్ణేన జలంతత్సూక్తతఃపిబేత్ ॥ ౨౫ ॥
తత్పత్న్యభిదేశంతు స్పృష్ట్వాదక్షిణకరేణవా ।
పౌరుషేణచసూక్తేన జపేత్షోడశవారతః ॥ ౨౬ ॥
తతఃకృత్వాత్విదంకర్మ కర్తవ్యంద్విజభోజనం ।
పాయసాన్నంతుదాతవ్యం శ్రోత్రియాయకుటుంబినే ॥ ౨౭ ॥
యథావిభవవిస్తారం తథాకర్తవ్యమేవచ ।
ఏవంయఃకురుతేమర్త్యో లభేద్దీర్ఘాయుషంసుతమ్ ॥ ౨౮ ॥
మాతృశాపాద్విముచ్యేత స్త్రీదోషాన్ముచ్యతేక్షణాత్ ।
ఇదంతుగిరిజేనిత్యం నప్రకాశ్యంకదాచన ॥ ౨౯ ॥
అపుత్రామృతపుత్రావా యాచకన్యాంప్రసూయతే ।
[illegible] సాజనయేత్పుత్రం సౌ[illegible]సమన్వితమ్ ॥ ౩౦ ॥

తా. అశ్వత్థపత్రమునందుండు చరుసంపాతమును దర్భలచే ఆచ్ఛాదన చేసి పురుషసూక్తమునుజపించి, దర్భలచే భార్యస్పృశించుకొని పునః పురుషసూక్తమునుజపించి పురుషసూక్తముయొక్క పదియారుబుక్కులచే క్రమముగ చరుసంపాతమును భార్యకుప్రాశనచేయించి పునఃపురుషసూక్తమున అదేఅశ్వత్థపత్రమునుచే భార్యకుజలపానముచేయించి దర్భలచేగాని, హస్తముచేతగాని భార్యయొక్క నాభిదేశమును స్పృశించుకొని పురుషసూక్తమును పదియారు ఆవర్తులుజపించవలయును. ఈలాగున హోమకర్మనుసమాప్తిచేసి అనంతరమున బ్రాహ్మణసమారాధనమునుచేసి శ్రోత్రియుడును, కుటుంబియునైన బ్రాహ్మణునికి పాయసదానమును చేయవలయును. వంచనలేక తనకున్నద్రవ్యమునకు తగునైనద్రవ్యవ్యయముచేసి యేమనుజుడు ఈక్రమమునాచరించునో, అట్టిమను జుడుదీర్ఘాయుష్మంతుడగు పుత్రునిబొందును. మాతృశాపమువల్లను, స్త్రీశాపమువల్లను తత్షణమువిముక్తుడగును. సంతతిలేని స్త్రీకాని, మృతసంతానముగలస్త్రీగాని కన్యకలనేప్రసవించెడుస్త్రీగాని ఈక్రమమునాచరించినయెడల మనములలును ముమ్మనములును కనియెడిపుత్రునిశీఘ్రముగా ప్రసవించును.

ఇతి సంతానదీపికాయాం ఏకాదశోధ్యాయః.

ద్వాదశాధ్యాయప్రారంభః.

సర్పశాపనివృత్త్యుపాయ ప్రతిపాదకం.

అతఃపరంప్రవక్ష్యామి సర్పశాపాద్విమోచనం।
లగ్నాత్పంచమగేరాహౌ చంద్రాద్వాపంచమేఫణీ॥ ౧॥
నవమేవాథచంద్రాద్వా సంస్థితేఫణినాయకే।
శౌరకేబలహీనేవా సర్పశాపాత్సుతక్షయః॥ ౨॥

తా. అనంతరమునసర్పశాపలక్షణమును శాపనివృత్త్యుపాయమునుదెలిపెదనని పార్వతితోపరమేశ్వరుండిట్లనియె. రాహువు లగ్నమునకు అథవా చంద్రునకుపంచమమందుగాని, అథవానవమమందుగాని—

కుడు బలహీనుడుగావున్న యెడల సర్పశాపమునలన పుత్రనాశమగునని తెలియవలయును.

సర్పశాపాత్పుత్రనాశయోగాః.

సుతేశేరాహుసంయుక్తే చంద్రసూర్యయుతేక్షితే।
కారకేశత్రురాశిస్థే సర్పశాపాత్సుతక్షయః॥ ౩॥

తా. పంచమాధిపతి రాహు చంద్రసూర్యులతోఁ జేరిగాని, జూడబడిగానియుండి, కారకుడు శత్రురాశియందున్న యెడల సర్పశాపమువలన పుత్రనాశమగును.

శుభేశేవ్యయరాశిస్థే వ్యయేశేశుభరాశిగే।
కారకేపాపసంయుక్తే సర్పశాపాత్సుతక్షయః॥ ౪॥

తా. నవమాధిపతిద్వాదశమందును, ద్వాదశాధిపతినవమమందును వుండి కారకుడు పాపగ్రహములతోఁ చేరియున్న యెడల సర్పశాపమువలన పుత్రనాశమగును.

పుత్రస్థానంగతేరాహౌ పుత్రేశసహితేథవా।
శుభైరవీక్షితేవింద్యాత్సర్పశాపాత్సుతక్షయః॥ ౫॥

తా. రాహువు,పంచమస్థానమందుగాని, పంచమాధిపతితోఁ చేరిగాని వుండి శుభగ్రహములచే జూడబడకవున్న యెడల సర్పశాపమువలన పుత్రనాశమగును.

నవమాధిపతౌభౌమే కేతుయుక్తేవ్యయంగతే।
పంచమేపాపసంయుక్తే సర్పశాపాత్సుతక్షయః॥ ౬॥

తా. కుజుడు నవమాధిపతియై కేతువుతోఁ జేరి ద్వాదశమందును, పంచమమందు పాపగ్రహములును వున్న యెడల సర్పశాపమువలన పుత్రనాశమగును.

సుతస్థానాధిపేసూర్యే రాహుమాందియుతేక్షితే।
సుశాపాపసమాయుక్తే దోషస్సర్పాద్భవిష్యతి॥ ౭॥

తా. సూర్యుడు పంచమస్థానాధిపతియై రాహుగుళికలతోఁ జేరిగాని, ...జూడబడిగాని...గురువు పాపగ్రహములతోఁ జేరివున్న యెడలసర్పశాప

ముపలన దోషముగలుగును.

సుతే శేనీచసంయుక్తే సుతస్థానేస్థితేభృగౌ।
గురుదృష్టియుతేవాపి సర్పశాపాత్సుతక్షయః॥ ౮॥

తా. పంచమస్థానాధిపతినీచమందుగాని నీచగ్రహములతోఁజేరిగాని వుండి, పంచమమందు శుక్రుడుండి బృహస్పతిచే జూడబడుచున్నయెడల సర్పశాపమువలన పుత్రనాశమగును.

సుతస్థానాధిపేచంద్రే బుధేనసహితేక్షితే।
రాహుదృష్టియుతేచంద్రే సర్పదోషాత్సుతక్షయః॥ ౯॥

తా. చంద్రుడు పంచమాధిపతియై బుధరాహువులతోఁచేరిగాని జూడబడిగాని వున్నయెడల సర్పదోషమువలన పుత్రనాశమగును.

సుతనాథేబుధేరాహు దృష్టియుక్తేవ్యయేగురౌ।
రంధ్రేశసహితేలగ్నే సర్పశాపాత్సుతక్షయః॥ ౧౦॥

తా. బుధుడు పంచమాధిపతియై రాహువుచేజూడబడుచును, ద్వాదశమందుగురువును, అష్టమాధిపతి లగ్నమందును వున్నయెడల సర్పశాపమువలన పుత్రనాశమగును.

మూర్తౌశుక్రేరిపౌచంద్రే కామేవ్యోమ్నిధరాసుతే।
రిఃఫేసుతేశసహితే రాహుయుక్తేగురౌశుభే॥
సర్పశాపాత్సుతస్యాయుః క్షీయతేనాత్రసంశయః॥

తా. లగ్నమందు శుక్రుడును, షష్ఠమమందుచంద్రుడును, సప్తమమందుగాని దశమమందుగాని కుజుడును, ద్వాదశమందు పంచమాధిపతియును, గురువు రాహువుతోఁచేరి నవమమందును వున్నయెడల సర్పశాపమువలన పుత్రులకు ఆయుస్సునాశమగును.

పంచమాధిపతౌజీవే మందదృష్టియుతేరిపౌ।
తత్స్థానాధిపతౌ[illegible]ద్రే కేతుయుక్తేసరీసృపాత్॥ ౧౨॥

తా. బృహస్పతి పంచమాధిపతియై శనిచే జూడబడి షష్ఠమందును చంద్రుడు ఆషష్ఠస్థానాధిపతియై కేతువుతో చేరియున్నయెడల సర్పశాపమువలన పుత్రనాశమగును.

మార్జాలహననాత్పుత్రనాశయోగాః.

సుతస్థానాధిపేమందే మాందియుక్తేవ్యయంగతే ।
కారకేరిఃఫరంధ్రారి భావాంతేవ్యధితిష్ఠతి॥
మార్జారహననాత్పాపా త్సుతనాశోభవిష్యతి॥

తా. శనిపంచమాధిపతియై గుళికయమకంటకాదులతోఁజేరి ద్వాదశమందును, కారకుఁడు ద్వాదశాష్టమ షష్ఠములలో నెక్కడనైనను వున్నయెడల మార్జాలహత్యాదోషమువలన పుత్రనాశమగును.

సుతనాథేబుధేమాంది దృష్టియుక్తేనిశాకరే ।
గుర్వారిఃఫారిరంధ్రస్థే తథామార్జారహింసనాత్॥

తా. బుధుఁడు పంచమాధిపతిగాను, చంద్రుఁడుగుళికాదులచేఁజూడబడుచును గురువు షష్ఠాష్టమద్వాదశములలో నొకస్థానమునందునువున్నయెడల మార్జాలహననమువలన పుత్రనాశమగును.

సుతేశేస్తగతేనీచ గ్రహేష్వేకోథవాబహూ ।
కార్యేరాహుయుతేవాపి తథామార్జారహింసనాత్॥

తా. పంచమాధిపతి సప్తమమందును నైకగ్రహముకాని, అనేకగ్రహములుగాని నీచులుగాను, దశమమందు రాహువును వున్నయెడలమార్జాలహింసవలన సంతాననాశమగును.

సర్పసంహారదోషేణ కులక్షయకరంభవేత్ ।
జన్మాంతరసహస్రేషు గూఢపాతకనంయది॥
పునఃపునశ్చదోషాణాం కల్పితంకర్మబంధనాత్ ।
తథామార్జారహననా త్కులక్షయకరంభవేత్॥

తా. అనేకజన్మములయందు సర్పసంహారముచేసినపాపముచే కులనాశమగును. ఆలాగుననే అనేకజన్మములయందు అనేకావర్తులుమార్జాలహత్యనాచరించియుండినను కులనాశముకాగలదు.

మృతసర్పసర్పాండవయోఃభేదాత్పుత్రనాశక్రమః

ఏకయాసశిశోర్నాశా దేకాబ్దశిశునాశనమ్ ।
మాసయుగశిశోర్నాశా ద్వ్యబ్దశిశునాశనమ్॥

త్రైమాసికశిశోర్నాశా దబ్దత్రయశిశోర్మృతిః।
ఏకమాసస్యచైకైక మష్టమాబ్దం యథాక్రమమ్॥

తా. ఒకనెలదినములైయుండు సర్పమార్జాలములను సంహరించియున్న యెడల నొకసంవత్సరమువయస్సుగలశిశువునాశమగును. రెండుమాసములైయున్న సర్పమార్జాలములనుసంహరించిన రెండుసంవత్సరములవయస్సుగలశిశువునాశమగును. మూడుమాసములైయున్న సర్పమార్జాలహత్యనాచరించియుండిన మూడుసంవత్సరముల వయస్సుగల శిశువునాశమగును. ఈలాగుననే నొకమాసమువయస్సుగల సర్పమార్జాలహత్యకునొకసంవత్సరవయస్సుగలశిశునాశప్రకారము యెనిమిదిమాసములవఱకునుఎనిమిదిసంవత్సరములుగలశిశువునాశముగలుగుచుండును.

శతద్వయోర్ధ్వం సర్పస్య చతుశ్చత్వారిసంఖ్యకమ్।
అండం సర్పస్యవిజ్ఞేయం దోషస్స్యాదండనాశనే॥
ఏకాండనాశనేచైవ ఏకగర్భస్యనాశనమ్।
తథాసర్పస్యచాండస్య ఏకైకస్యయథాక్రమమ్॥
విజ్ఞేయంగర్భనాశంచ శ్రేయసేబుద్ధివిస్తరాత్॥

తా. ఇన్నూటనలబైనాలుగు అండములు(అండమనగాగుడ్డు)సర్పమునకుగలుగును. అట్టిసర్పాండమునునాశముచేసిన పాపము సంభవించును. ఒకఒక అండనాశమునకు ఒకఒకగర్భమునాశమగును. కావుననిట్టివిషయమునుబుద్ధిమంతుడగుమనుజుడు క్షేమముకొఱకు తెలిసియుండవలయును.

సర్పశాపనివారక ప్రాయశ్చిత్తప్రకారః.

ఏతయోః పాపయోర్దేవి ప్రాయశ్చిత్తమిహైకథా।
తద్దోషపరిహారార్థం శాంతింకుర్యాద్యథావిధి॥

తా. ఓపార్వతీ సర్పమార్జాల సర్పాండనాశము మొదలగు దోషములకు ప్రాయశ్చిత్తము నొకేవిధమైయుండును. కావున అట్టిదోషపరిహారముకొఱకు శాస్త్రోక్తక్రమమున శాంతినిచేయవలయును.

శుభేదినేశుభేఋక్షే సులగ్నే సుముహూర్తకే।
వేదశాస్త్రార్థతత్త్వజ్ఞ మాచార్యంవరయేత్. సుధీః

తా. శుభనక్షత్రముతోచేరిన శుభదినమందు శుభలగ్నమున వేద శాస్త్రార్థతత్వజ్ఞుడగు బ్రాహ్మణుని ఆచార్యునిగావరించవలయును.

తాదృశాన్బ్రాహ్మణానష్టౌ ఋత్విగర్థే నియోజయేత్ ।
కర్తా పత్నీసమేతశ్చ బ్రాహ్మణానాం త్రిప్రదక్షిణమ్॥
నమస్కారంతతఃకృత్వా విజ్ఞాప్యపరిషన్ముఖమ్ ।
సంకల్పమపిపుణ్యాహం పంచగవ్యంయథావిధి॥
శిష్టకర్మాణిసర్వాణి ఆచార్యస్యముఖాత్తతః ।
తతఃపరంప్రకర్తవ్యం సంకల్పాది ప్రపూర్వకమ్॥

తా. ఆలాగుననే వేదశాస్త్రతత్వజ్ఞులుగానుండెడి యెనిమిదిమంది బ్రాహ్మణులను ఋత్విక్కులుగానియమింపవలయును. అనంతరమునందుకర్త భార్యాసమేతుడై ఆబ్రాహ్మణులకుత్రిప్రదక్షిణనమస్కారములనాచరించిపరిషన్ముఖమునవిజ్ఞాపనచేసి సభ్యులచేనాజ్ఞనొంది సంకల్పించిశాస్త్రోక్త క్రమమున పుణ్యాహపంచగవ్యములనాచరించి తక్కిన కర్మలన్నియును ఆచార్యునిమూలకముగా సంకల్పించినరీతిన నెరవేర్చవలయును.

తండులపిష్టనిర్మాణక్రమః.
పిష్టసర్పాండరచనాక్రమః.

యవతండులమాహృత్య త్రిప్రస్థంతిలసంయుతమ్ ।
ఏలాలవంగకర్పూర చందనైర్గోఘృతైర్యుతమ్॥
సంపిష్య తేనకర్తవ్యం ఫణియుగ్మంయథావిధి ।
అశీతిశివసైవ షష్ఠ్యుత్తరశతాండకమ్॥
కాలకూటంతథైవైకం వృశ్చికంవృషనక్రకం ।
స్థూలకూటంచవల్మీక మాహృత్యద్విశతోపరి॥
చతుశ్చత్వారింశదండం కారయేద్విధివత్తతః ।
కృత్వాప్రాణప్రతిష్ఠాంచ పూజయేత్ఫణినూక్తైః॥

తా. మూడుబళ్ళుబియ్యము మంచినువ్వులు, మూడుబళ్ళులు వరిబియ్యమున్నూ నీవచ్చి చక్కగాశోధించి రెండునుచేర్చిపిండిచేసి యేలకులులవంగములు [illegible] యవతండుల పిష్టముతో

చేర్చి వాట్లచే రెండుగొప్పసర్పములను మొనసై చిన్నసర్పములనునూట అరువది సర్పాండములను అట్లనే వొకకాలకూటమనువిషపిండమును వొకవృశ్చికమును వొకవృషభమును వొకమకరమును గొప్పదిగా శిఖరమునకుఁజేరియుండునట్లు వొకపుట్టనుచేసి మరల నలుబదినాల్గుసర్పాండములనుచేసి అనంతరమున వీట్లకుప్రాణప్రతిష్ఠ జేసి సర్పసూక్తములచే షోడశోపచారపూజాక్రమమున వస్త్రనైవేద్యతాంబూలదక్షిణాసహితముగ పూజించవలయును.

కలశస్థాపనవిధిః.

గోమయేనైవసంలిప్య రంగవల్ల్యాద్యలంకృతే।
శుచౌదేశేసుపుణ్యాహే సుకృత్వామంటపత్రయమ్॥
అష్టద్రోణాస్తథావ్రీహీ స్తండులంస్తేతదర్ధకమ్।
తదర్ధాంతుతిలాన్దద్యా న్మాషంచైవయథాక్రమమ్॥
ఏవంస్థండిలత్రితయంచ కృత్వాతైర్ధాన్యరాశిభిః।
తదూర్ధ్వేంకమలంలిఖ్య కణేకాలశుస్తైర్యుతమ్॥
తంతునావేష్టితాన్కుంభాం స్థండిలోపరివిన్యసేత్।
శుద్ధోదకేనసంపూర్య రత్నకూర్చాదినిక్షిపేత్॥
ఆమ్రశాఖాంనారికేళ మూర్ధ్వేకూర్చంసవస్త్రకం।
కవర్ణత్రయనువర్ణేన రుద్రవిష్ణ్వాహిరూపకాః॥
కృత్వాతుప్రతిమాస్సమ్యక్తత్తత్కుంభోపరిన్యసేత్।
శంఖంపద్మంమహాపద్మం గుళికంతక్షకంతథా॥
కార్కోటకంమహానాగం కాలకూటంతథైవచ।
ఆవాహ్యసర్పగాయత్ర్యా సర్పసూక్తైర్యథాక్రమమ్॥
ఏతానష్టమహానాగా న్పూజయేత్కలశోపరి।
ఆవాహ్యవిధివత్తత్ర రుద్రవిష్ణూయథాక్రమమ్॥

వేదాదిపారాయణక్రమః.

పూజయేద్దక్షిణేకుంభే రుద్రంరుద్రైస్స్వమంత్రకైః।
[illegible]

కుంభంస్పృష్ట్వాజపేత్సర్వ గాయత్రీంచసహస్రికం।
నమోఅస్త్వితిసర్వేభ్య ఇత్యష్టశతకంజపేత్॥
కుంభంస్పృష్ట్వాజపేద్రుద్ర గాయత్రీంచసహస్రికం।
నమకంచమకంచైవ రుద్రసూక్తమతఃపరమ్॥
వారుణంబ్రహ్మసూక్తంచ గోసూక్తంచ నృసూక్తకం।
పవమానంచభూసూక్తం ఆసురీశానమేవచ॥
మహాసౌరంబృహత్సామ సామరాథంతరంతథా।
ఏతానిరుద్రసూక్తాని రుద్రకుంభేజపేద్బుధః॥
తతస్పృష్ట్వావిష్ణుకుంభం వేదాదీన్విష్ణుసూక్తకం।
జపిత్వావిష్ణుగాయత్రీ మష్టోత్తరసహస్రికమ్॥
మహానారాయణంచైవ పౌరుషంసూక్తమేవచ।
అతోదేవేతిషణ్మంత్ర మధిత్వాశ్రీరనోనుమః॥
శ్రీసూక్తంతుతతఃపశ్చాల్లక్ష్మీసూక్తంతథైవచ।
వసుసూక్తంవాలఖిల్య మబ్లింగంవారుణంతథా॥
ఏతానిసూక్తమంత్రాణి విష్ణుకుంభేజపేద్బుధః॥

తా. గోమయముచేనలుకబడిరంగవల్ల్యాదులచే నలంకరింపఁబడి పరిశుద్ధమైయుండు ప్రదేశమునందు శుభలగ్నమున మూడుమంటపములనుకల్పించి రాళ్ళుమొదలైనవిలేనట్లు చక్కఁగశోధించియుండెడి యెనిమిది తూములువడ్లను, నాలుగుతూములుబియ్యమును, ఒకతూముడు మినుములను రెండుతూములుమంచినూవ్వులును ప్రతిమంటపమునందును వేసి ధాన్యరాసులను జేసి ఆరాసులపైన కణికాకాలతండులయుక్తములై యుండు నటుల కమలములువ్రాసి నూతనతంతువేష్టితంబులగు కలశంబుల నాధాన్యరాసులపైయుంచి శుద్ధోదకపూరణముచేసి రత్నహిరణ్యకూర్చచూతపల్లవ నారికేళవస్త్రాదులను కలశములయందుంచి మూడుమూడుకర్ష ప్రమాణముగల సువర్ణముచే సర్వవిష్ణురుద్రాకృతులుగల ప్రతిమలను చేయించి కలశములయందుంచి శంఖపద్మమహాపద్మగుళికతక్షకకార్కో- [illegible] కములను సర్వ

సూక్తసర్వగాయత్రులచే నావాహనచేసి షోడశోపచారపూజాక్రమము నకలశములయందుపూజించి అట్లనే దక్షిణోత్తరకుంభములయందురుద్ర విష్ణులనావహించి రుద్రసూక్తరుద్రగాయత్రులచే రుద్రులనువిష్ణుసూక్తవిష్ణుగాయత్రులచేవిష్ణువునుపూజించి సర్పకలశములను స్పృశించుకొనిసహస్రావర్తి సర్పగాయత్రిని నూటయెనిమిదావర్తులు "నమో అస్తుసర్పేభ్యః" అను సర్పసూక్తమునుజపించి అట్లనే రుద్రకుంభమును స్పృశించుకొని సహస్రావర్తి రుద్రగాయత్రిని, నమకము, చమకము, రుద్రసూక్తము, వరుణసూక్తము, బ్రహ్మసూక్తము, గోసూక్తము, పురుషసూక్తము, పవమానము, భూసూక్తము, అసుశ్శిశానః-ఈశానఃమహానారము, బృహద్రథంతరసామముమొదలగు రుద్రసూక్తములనుజపించి అనంతరమున విష్ణుకుంభమును స్పృశించుకొని అష్టోత్తర సహస్రవిష్ణుగాయత్రిని ఋగ్వేదము మొదలగు వేదములను విష్ణుసూక్తముమహానారాయణము, పురుషసూక్తము, అతోదేవానా అను ఆరుమంత్రములు అభిత్వాశ్శూరనోనుమః శ్రీసూక్తము, లక్ష్మీసూక్తము, వసునూక్తము, వాలఖిల్యము, అబ్లింగములు, వారుణసూక్తము మొదలగు విష్ణుసూక్తములను జపించవలయును.

సర్పశాంతిహోమాదిక్రమః.

కుంభానాంపశ్చిమేభాగే అగ్నికుండంసమాచరేత్ ।
స్వగృహ్యోక్తవిధానేన ముఖాంతం హోమమాచరేత్ ॥
సర్పశ్రీరుద్రవిష్ణూనాం సూక్తైఃపాలాశసంభవైః ।
సమిద్భిరాద్రక్షైర్హుత్వా అష్టోత్తరసహస్రకమ్ ॥
ఏవమన్నేనచాజ్యేన హుత్వాస్విష్టకృదాదికం ।
పిష్టసర్పాకృతింహంత్రైశ్చ పిష్టాండంపురతోన్యసేత్ ॥
కుశైశ్చాథసంస్పృశ్య అనుర్వాంతంతథాజపేత్ ।
పునఃపునస్తతోజప్త్వా నమో అస్తిత్వోచంజపేత్ ॥
ప్రాణాన్క్రమేణసంస్థాప్య చితింకృత్వావిధానతః ।
చితోపరివినిక్షిప్య సర్వానందాన్యథాక్రమమ్ ॥
నమోఅస్తుతిభిస్తుంతేని రుద్రసూక్తముసు. నా. .

మార్జయేత్సర్వగాయత్ర్యా అష్టోత్తరశతైస్తథా॥
హోమాగ్ని నాదహేత్పశ్చా ప్రజ్వాల్యాగ్నింహునేత్పునః॥
మయాపూర్వభవేనాగా హింసితాయూయమేవహి॥
తత్ప్ర మధ్వాంకృపాదృష్ట్యా కురుధ్వంజీవపుత్రకం ।
గూఢపాథనదాద్దోషా న్మోక్షయిష్యామ్యహంపునః॥
దహనాత్సర్వసర్పాణాం మయాజన్మశతార్జితాత్ ।
పీతాభ్యాంమనుయుగ్మాభ్యాం హునేదాజ్యేనషోడశ ।
భస్మీకృత్వాపిష్టసర్పా న్సర్వానేనయథావిధి ।
రుద్రకుంభజలేనైవ సేచయేద్రుద్రసూక్తకైః॥
తద్భస్మసమ్యగాదాయ మహానద్యాంవినిక్షిపేత్ ।
స్నాత్వాముహూర్తకంతత్రైవ స్థిత్వాశుచిసమన్వితః॥
విష్ణుకుంభోదకేనైవ మార్జయేద్వారుణాదిభిః ।
తత్పశ్చాదభిషేకంస్యా త్స్నానంవిష్ణుజలేనవై॥
పునస్స్నాత్వాసపత్నీక శ్శుచిర్భూత్వాసమాహితః॥
ఆచార్యంపూజయిత్వాతు సర్పశాపవిముక్తయే॥
ప్రతిమాభిస్సవస్త్రాభి రాచార్యం పూజయేద్ధనైః॥
పయస్వినీంచగాందద్యా ద్వస్త్రాలంకారసంయుతామ్॥
అభ్యర్చ్య బ్రాహ్మణానష్టౌ వస్త్రాలంకారసంయుతం ।
బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా ద్దక్షిణాభ్యంగపూర్వకమ్॥
సర్పశాంతిమహాత్వాచ జీవపుత్రంలభేద్ధ్రువం ।
శ్రీజపాథనాత్పాపా న్ముచ్యతేనాత్రసంశయః॥

తా. అనంతరము సకలకలశములకుపశ్చిమభాగమందుహోమకుండమును నిర్మించిస్వగృహ్యసూత్రోక్తక్రమమునముఖాంతహోమమునాచరించి సర్పసూక్తరుద్రసూక్తవిష్ణుసూక్తములచే అష్టోత్తరసహస్రావృత్తి పాలాశసమిచ్చర్వాజ్యహోమము నాచరించిస్విష్టకృదాదిహోమమునుజేసిహోమసమాప్తి జేసిపిష్టసర్పాంగాదులను అగ్నికిపూర్వభాగమందుంచి దర్భలచే స్పృశించుకొని పలుమారు ప్రాణప్రతిష్ఠామంత్రములను జపించి నమోఅస్తుసర్పేభ్యః అను ఋఙ్మంత్రములను జపించి క్రమముగ ప్రాణ [illegible] ఆజ్యాదులను

క్రమముగావుంచి నమోఅస్తుసర్పేభ్యః అను మూడుమంత్రములచేతను, రుద్ర సూక్త రుద్రసర్పగాయత్రులచేతను, అష్టోత్తరశతావర్తిత రుద్రకలశోదకముచే మార్జనచేసి హోమాగ్నిచే సర్పాదులనుదహించి పునః ఆఅగ్నిని ప్రజ్వలింపచేసి దానియందే ఓ సర్పశ్రేష్ఠములారా! నేనుపూర్వజన్మమునందు మిమ్ములను హింసించియుండెడిదానివల్ల ఐనటువంటి అపరాధమును క్షమించి దయచేసి నాకు ఆయుష్మంతుడగు పుత్రుడుకలుగునటుల చేయవలయును. ఇప్పుడు జేయుసర్పదహనమువలన నేనుఅనేకజన్మశతములయందు జేసిన సర్పహననరూపదోషముచేవిముక్తుడగుదుననియెడి అర్థముల, మయాపూర్వభవేనాగాః-గూఢపాద్ధనాద్దోషాత్ - అను రెండుమంత్రములచే పదియారావృత్తులు ఆజ్యహోమమును జేసి పిష్టసర్పాదులనుక్రమముగదహించి భస్మముజేసి రుద్రకుంభోదకముతో రుద్రసూక్తములచే ఆభస్మమునుతడిపి శేషములేనట్లు ఆభస్మమునుకొనిపోయి మహానదిజలమునవుంచి స్నానముజేసి పరిశుద్ధుడుగా వక ముహూర్తము అక్కడనేవుండి పూజామంటప సమీపమునకువచ్చి విష్ణుకుంభోదకముతో విష్ణుసూక్త వారుణాది మంత్రములచే మార్జనాభిషేకములను ఆచార్యాదులాచరించి నవంతరమందు పునఃభార్యాసహితుడై స్నానముచేసి శుభకరంబులగువస్త్రాదులనుధరించి సంతుష్టాంతరంగుడై సర్పశాపవిముక్తికొరకు కలశవస్త్రవిశేషధనముతో చేరినప్రతిమచేతను వస్త్రాభరణాదులచేతను ఆచార్యునిబూజించి విశేషముగ పాలుపిదికెడి గోవును దానముచేసి వస్త్రాలంకారదక్షిణచే ఋత్విక్కులనుపూజించిన తరువాత విశేషదక్షిణాఢ్యంగపూర్వకముగ బ్రాహ్మణసమారాధనము చేయవలయును. ఇట్లుజేసినయెడల సర్పశాంతి మాహాత్మ్యమువల్ల ఆయుష్మంతుడగు పుత్రుడుగలుగును. శ్రీసూక్తాదిమహామంత్రముల జపమునాచరించినమాహాత్మ్యమువలన సర్పశాపమువలనవిముక్తుడగును. ఈవిషయమందు సంశయములేదని పరమేశ్వరుండు పార్వతీదేవికి యానతిచ్చెను.

మార్జారహననదోష ప్రాయశ్చిత్తవిధిః.

మార్జారహననాత్పాపా న్మోక్షణంచ బ్రవీమి తే ।
సౌవర్ణరజతైస్తామ్రైః కృత్వా మార్జారరూపకమ్॥
కలశోపరివిన్యస్య అలంకృత్వాశుభాక్షతైః ।
కృత్వాప్రాణప్రతిష్ఠాంచ జపేత్తత్సర్వశాంతివత్॥
పునఃపూజాంసమాప్యాథ హోమంకృత్వాతిలాక్షతైః ।
జ్ఞానాజ్ఞానాన్మయాపూర్వం యద్గోప్యందుష్కృతంకృతమ్॥
తత్పాపంశమయాశుత్వం సృజపుత్రంశనైశ్చర ।
ఏతేనహుత్వామంత్రేణ అష్టోత్తరశతద్వయమ్॥
మార్జారప్రతిమాందాస్యే సర్వాన్పుత్రమవాప్నుయాత్ ।
మార్జారప్రతిమాందాస్యే సర్వాఘౌఘనివృత్తయే॥
దానేనానేనసుప్రీతః పుత్రందేహిశనైశ్చర ।
ఇతిదత్వాపునస్స్నాత్వా బ్రాహ్మణాన్భోజయేత్సుధీః॥
ఏవంకరోతిచేద్భక్త్యా పుత్రాన్పౌత్రాంశ్చవిందతే ।
రహస్యమిదమాఖ్యానం త్వయిస్నేహాన్మయేరితమ్॥
గోపనీయంప్రయత్నేన నప్రకాశ్యంత్వయానఘ॥

తా. మార్జారహత్యాదోషనివృత్తిప్రాయమును దెలిపెద వినుము. సువర్ణరజతతామ్రములలో మార్జాలప్రతిమను జేయించి కలశాగ్రమందుంచి పుష్పవస్త్రాక్షతలచే నలంకరించి ప్రాణప్రతిష్ఠ జేసి పూజించి సర్వశాంతియందు చెప్పియుండెడి క్రమమున మంత్రాదులను జపించి మరలపూజానంతరమున జ్ఞానముచేతఁగాని, అజ్ఞానముచేతఁగాని పూర్వజన్మమందు రహస్యముగ నేనుచేసియున్న పాపమును శీఘ్రముగ నివృత్తిచేసి పుత్రసంగలుగ జేయుము శనైశ్చరా అనియెడి అర్థముగల (జ్ఞానాజ్ఞానాన్మయాపూర్వం) అనేమంత్రపఠనపూర్వకముగ తిలాక్షతలచే రెండు అష్టోత్తరశతాహుతులను అగ్నియందు హోమము చేసి, సమస్తపాపములు నాశనమగుటకు మార్జారప్రతిమను దానము జేసెద ఓశనైశ్చరుఁడా! నీవు ఈదాన [illegible] పుత్రసంగలుగ జేయుమను అర్థ

ముగల (మార్జార ప్రతిమాంబాస్యే) అనుమంత్రముచే మార్జారప్రతిమాదానము నాచరించి పునఃస్నానము జేసి సంతుష్టచిత్తుండై బ్రాహ్మణసమారాధమునుం జేయవలయును. ఈలాగున ప్రాయశ్చిత్తము నాచరించిన యెడల పుత్రపౌత్రులను బొందును. ఓ పార్వతీ! రహస్యమైన ఈ వృత్తాంతమును నీయందు విశ్వాసముచే జెప్పితిని. కావున ప్రకాశపరచకమని పరమేశ్వరుండాజ్ఞ జేసెను.

ఇతి సంతానదీపికాయాం గూఢపాద్ధనమార్జారహనన
ప్రాయశ్చిత్తవిధిర్నామ ద్వాదశోధ్యాయః.

త్రయోదశాధ్యాయ ప్రారంభః.

బ్రహ్మశాపాత్పుత్రనాశ యోగాః.

అతఃపరం ప్రవక్ష్యామి బ్రహ్మశాపస్యలక్షణం ।
పంచమేనవమేఃవే మందయుక్తే పుగ్గృహే॥
భూమ్యాత్మజేనసందృష్టే బ్రహ్మశాపాత్సుతక్షయః॥

తా. అనంతరమున బ్రహ్మశాపలక్షణమునుం దెలిపెదనని పరమేశ్వరుండిట్లనియె. పంచమమందుగాని, నవమమందుగాని, బృహస్పతియును శనియుక్త స్థానమందుండి కుజునిచేఁ జూడబడుతునువున్న యెడల బ్రహ్మశాపమువలన పుత్రనాశమగునని తెలియవలెను.

సుతేశేసీచభే కేంద్రే కారకే స్తంగతేగురౌ ।
చంద్రేసూర్యసమాయుక్తే బ్రహ్మశాపాత్సుతక్షయః॥

తా. పంచమాధిపతినీచుడుగాను, పుత్రయోగకారకుడు లగ్నచతుర్థసప్తమదశమములలో నెక్కడనైనను గురుడు అస్తుడుగాను చంద్రుడుసూర్యునితోనువున్న యెడల బ్రహ్మశాపమువలన పుత్రనాశమగును.

బ్రహ్మశాపాన్నిర్వీర్యగుల్మోదరహృచ్ఛూలాదియోగాః.

వీర్యస్థానాధిపే స్వామే నష్టాష్టవ్యయరాశిగే ।
దేహాధిపేనసంయుక్తే నిర్వీర్యం బ్రహ్మశాపతః॥

తా. [illegible]

వుండి లగ్నాధిపతితోఁ జేరియున్న యెడల బ్రహ్మశాపమువలన వీర్యనాశమగును.

వీర్యాధిపేరవౌయస్య తస్యవీర్యంబలంనచ।
శుక్రేణసహితేవాపి వీర్యహీనోభవేన్నరః॥

తా. సూర్యుఁడు సప్తమాధిపతిగాని శుక్రునితోఁ జేరిగానియున్న యెడల ఆజాతకపురుషునకు బలవీర్యములునాశమగును.

దుశ్చిక్యేశేశుభేధీస్థే వీర్యేశేరోగసంస్థితే।
రోగేశేతనుభావస్థే గుహ్యరోగాత్సుతక్షయః॥

తా. శుభగ్రహము తృతీయాధిపతియై పంచమమందును, సప్తమాధిపతి అష్టమమందును, అష్టమాధిపతిలగ్నమందును వున్న యెడల రహస్యమైన రోగమువలన పుత్రనాశమగును.

మందేలగ్నగతేచంద్రే క్షీణేపాపసమన్వితే।
షష్ఠగేరంధ్రగేవాపి రోగంగుల్మోదరంవదేత్॥

తా. శని లగ్నమందుండి చంద్రుఁడు క్షీణుఁడై పాపగ్రహముతోఁ జేరి షష్ఠస్థానమందుగాని, అష్టమస్థానమందుగానివున్న యెడల హృదయమందు గడ్డగలిగి బాధయగుననవలయును.

లగ్నేశేరాహుసంయుక్తే లగ్నేశేస్తంగతేథవా।
అష్టమేమందసంయుక్తే గుల్మరోగాదికోనరః॥

తా. లగ్నాధిపతి రాహువుతోఁ జేరిగాని, అథవా అస్తుఁడైగానియుండి, అష్టమమందు శనియున్న యెడల ఆజాతకునకు హృదయమందు గడ్డచే బాధయగును.

మందేనసహితేచంద్రే కుజేనసహితేథవా।
మృగకర్క్యజమీనాంశే కుష్ఠరోగాత్సుతక్షయః॥

తా. చంద్రుఁడు శనితోఁగాని, కుజునితోఁగాని జేరి కర్కాటక మేష మీన నవాంశలలో నెక్కడనైనను వున్న యెడల కుష్ఠరోగమువలన పుత్రనాశమగును.

హిబుకేరాహుసంయుక్తే పాపగ్రహనిరీక్షితే।
[illegible]

టీ. చతుర్థస్థానము రాహువుతోఁగూడి పాపగ్రహముచేఁజూడఁబడుచుండి, లగ్నాధిపతి శత్రుక్షేత్రమందుగాని నీచస్థానమునగాని యున్న యెడల హృదయశూలవలన దేహమునకు బాధయగును.

పుత్రస్థానాధిపే సూర్యే రోగనాథయుతే రిపౌ ।
పాపగ్రహేణ సందృష్టే రోగాత్సంపీడ్యతే సుతః ॥

టీ. సూర్యుఁడు పంచమాధిపతియై షష్ఠస్థానమందు అష్టమస్థానాధిపతియుండి పాపగ్రహముచేఁ జూడఁబడుచున్న యెడల పుత్రునికి రోగబాధ గలుగును.

సుతస్థానాధిపే చంద్రే తు వ్యయే శేనయుతే వ్యయే ।
సూర్యగ్రహేణ సందృష్టే స్త్రీదోషాత్సుత నాశనమ్ ॥

టీ. చంద్రుఁడు పంచమాధిపతియై, అష్టమాధిపతి ద్వాదశమందుండి సూర్యునిచేఁజూడబడుచున్న యెడల స్త్రీదోషమునలన పుత్రనాశమగును.

సుతేశే రిపునాథేన సంయుక్తే ఽష్టమరాశిగే ।
శుభేశుభదృశాహీనే నిర్వీర్యాత్పుత్రనాశనమ్ ।
గర్భస్రావబహుత్వాచ్చ ఉదరే వ్యాధిపీడనమ్ ॥

టీ. పంచమాధిపతి షష్ఠస్థానాధిపతితోఁ జేరి అష్టమమందుండి, శుక్రుఁడు శుభగ్రహముచేఁజూడబడకున్న యెడల వీర్యనాశమువలన పుత్రనాశమగును. అనేక గర్భస్రావములు గలుగుటవలన హృదయమందు వ్యాధిచే బాధయగును.

సుతస్థానాధిపే సౌమ్యే క్షతిస్థే పాపసంయుతే ।
యుగ్మమాసాత్పరం ప్రాక్సప్తమాసాత్స్రవిష్యతి ॥

టీ. బుధుఁడు పంచమాధిపతియై పాపగ్రహముతో జేరి షష్ఠస్థానమందు వున్న యెడల రెండుమాసములకుపైన యేడు మాసములలోపల గర్భస్రావమగును.

పుత్రస్థానాధిపే జీవే రిపునాథయుతే రిపౌ ।
మందదృష్టియుతే స్రావం గర్భపిండస్య పాతనమ్ ॥

టీ. బృహస్పతి పంచమాధిపతియై షష్ఠస్థానమందును, షష్ఠస్థానాధిపతి

[illegible]

సుతస్థానాధిపే శుక్రే షష్ఠే శనియుతేక్షితే ।
మాహేయదృష్టిసంయుక్తే రోగాద్గర్భవినాశనమ్॥

తా. శుక్రుఁడు పంచమాధిపతియై షష్ఠస్థానాధిపతితోఁ జేరిగాని చూడఁబడిగానియుండి కుజునిచేఁజూడబడుచున్న యెడల రోగమువలన గర్భము నాశనమగును.

పుత్రస్థానాధిపే మందే సూర్యభౌమయుతేరివా ।
దృష్టియుక్తేథవా గర్భ నాశనం చ భవిష్యతి॥

తా. శని పంచమాధిపతియై షష్ఠస్థానమందు సూర్యాంగారకులు వుండినను అథవా జూచినను గర్భము నాశమునొందును.

చరస్థిరోభయే లగ్నా ల్లాభధర్మార్థకాః క్రమాత్ ।
త్రయాణాం కేంద్రసంస్థైశ్చ గ్రహైర్బాధా భవిష్యతి॥

తా. ఏకాదశ నవమ ద్వితీయస్థానములు చరస్థిర ద్విస్వభావరాసులై యుండి ఈమూడుస్థానములకు కేంద్రములయందు గ్రహములున్న యెడల గర్భమునకు బాధయగును.

గ్రహభేదాద్దేవతా రోగాదిభేదాః.

బాధాస్థానంగతే సూర్యే శివభూతాదిపీడనం ।
చంద్రే దుర్గాకృతం రోగం ధర్మదైవతపీడనమ్॥
భౌమే స్కందకృతం రోగం పుత్రనాశకరం భవేత్ ।
సౌమ్యే గంధర్వయక్షాది విమానస్థానవాసిభిః॥
భూతావేశాద్గర్భనాశో భవిష్యతి సుతక్షయః ।
జీవే బ్రాహ్మణశాపాచ్చ దేవానామపికోపనాత్॥
శుక్రే క్షయకృతం రోగం బ్రహ్మరాక్షసపీడనం ।
మందే చ భూతనాథానాం శైవానాం చాపి పీడనమ్॥
రాహౌ సర్పకృతం రోగం కేతౌ చండాలపీడనం ।
మాందౌ ప్రేతకృతం రోగ గర్భనాశకరం భువి॥

తా. సూర్యుఁడు అష్టమస్థానమును బొందియున్న యెడల శివభూతాదులచేఁ గర్భమునకు బాధకలుగును. అష్టమమున చంద్రుఁడున్న యెడల [illegible] దేవతలచే బాధయగును. అష్టమందు కుజుఁడున్న యెడల

న్బ్రహ్మహత్యాబాధచేపుత్రనాశమగును. అష్టమమున బుధుఁడున్న యెడల విమానాదులయందు సంచరించెడి గంధర్వయక్షాదిబాధచేతను భూతావేశాదులవల్లను గర్భనాశము, పుత్రనాశము గలుగును. అష్టమమున బృహస్పతియున్న యెడల బ్రాహ్మణశాపమువల్లను, దేవశాపమువల్లను పుత్రనాశమగును. శుక్రుఁడు అష్టమమందున్న యెడలయక్షబ్రహ్మరాక్షసాది బాధచేగర్భనాశమగును. శని అష్టమమందున్న యెడలభూతగ్రహములచేతను, శైవాదిబాధలచేతను పుత్రనాశమగును. అష్టమమున రాహువున్న యెడల నాగసంబంధమైనబాధచేపుత్రనాశమగును. కేతువు అష్టమమందున్న యెడల చండాలగ్రహాదిబాధచేగర్భనాశమగును. గుళిక యమకంటకాదులు అష్టమమందున్న యెడల ప్రేతాదిబాధచే పుత్రనాశమగును.

ఏతే దేవిమహాదోషాః పుత్రక్షయకరా ఇమే ।
ఇతిజ్ఞాత్వాసుతచ్ఛాంతిః కృతాచేత్పుత్రసంభవః॥
భవిష్యతినసందేహో రహస్యంప్రబ్రవీమి తే ।
గోపనీయంప్రయత్నేన గిరిజేసుతవృద్ధిదమ్॥

తా. ఓ పార్వతీ! ఈ పిమ్మట చెప్పిన మహాదోషములన్నియు పుత్రనాశమునుగలుగ జేయును. కావున నీవిషయమునెఱింగి శాంతిని జేసిన యెడల దోషనివారణమై సంతానముగలుగును. సందేహము లేదు. సంతానవృద్ధికరమగు నీసంగతిని ప్రకాశబరచకమని పరమేశ్వరుఁడు ఆజ్ఞాపించెను.

ఇతిశ్రుత్వాశుభంవాక్యం ప్రణమ్యశిరసాశివం ।
పునఃప్రోవాచభక్త్యాసా శంకరంలోకశంకరమ్॥
పూర్వోక్తగ్రహదోషాణాం నివృత్తింవదమేప్రభో ।
రవిదోషనివృత్త్యర్థం శివపూజాక్రమంవద॥

తా. శుభకరమగుపరమేశ్వరునివచనమునాకర్ణించి, సర్వలోకసుఖప్రదుఁడగుపరమేశ్వరుఁడా! పూర్వోక్తదోష నివారకములగు నుపాయములను; సూర్యదోషమునివారకమగు శివపూజాక్రమమును దెలుపమని పార్వతియడుగ పరమేశ్వరుం డిట్లనియె.

రవిదోషనివారక శివపూజాప్రకారః.

మాఘమాసేసితేపక్షే రౌద్రభేసోమవాసరే ।

పూజయేచ్ఛతరుద్రైశ్చ స్ఫాటికంలింగముత్తమమ్॥
లింగదానంచయఃకుర్యాత్సపుశతవార్షికం।
లబ్ధ్వాసుఖమవాప్నోతి మోదతేపుత్రసంపదా।
రవిదోషనివృత్తిశ్చ భవిష్యతినసంశయః॥

తా. మాఘమాసశుక్లపక్షమున ఆర్ద్రానక్షత్రముతోఁగూడినసోమ వారమునందు శతరుద్రీయముచే స్ఫటికలింగమునుపూజించి లింగదానము నాచరించినయెడల నూరుసంవత్సరములు జీవించెను పుత్రునిబొంది పుత్రసంపత్తుచే సుఖమునొందును. ఇట్లు శివపూజ చేసినయెడల సూర్యునివలన గలిగినబాధ నివృత్తియగును సందేహములేదు.

చంద్రదోషనివారకదుర్గాపూజ.

శశిదోషనివృత్త్యర్థం దుర్గాదేవీంప్రపూజయేత్ ।

కుజదోషనివారక సుబ్రహ్మణ్యపూజాతన్మంత్రజపశ్చ.

యదిభౌమకృతందోషం సుబ్రహ్మణ్యస్యపూజనాత్॥
తన్మంత్రదశసాహస్రి జపాన్నశ్యతితత్క్షణాత్॥

తా. చంద్రునివలన గలిగిన దోషనివృత్తియగుటకు దుర్గాదేవిని పూజించవలయును. కుజునివలన బాధకలిగియున్నయెడల సుబ్రహ్మణ్యేశ్వరునిపూజించి సుబ్రహ్మణ్యమంత్రమును పదివేలు జపముచేసిన శీఘ్రముగా కుజబాధ నివృత్తియగును.

బుధశాపనివారకవిష్ణుప్రీతికర యాగసాలగ్రామదానే.

విష్ణునాసంభవస్యాస్య దోషస్యశమనంమఖాత్।
సాలగ్రామశిలాదానాత్పుత్రంలబ్ధ్వాసమోదతే॥

తా. విష్ణువలనగలిగిన బాధనివృత్తియగుటకుతానుయజ్ఞమునుజేసి, అథవా ఇతరులమూలకముగచేయించి సాలగ్రామదానము నాచరించిన యెడల ఆబాధనివృత్తియై పుత్రునిబొంది సంతోషించును.

గురుశాపనివారకబ్రాహ్మణోపనయనాదికథనం.

గురుశాపస్యదోషస్య ప్రాయశ్చిత్తంహితంశృణు।
ద్విజపుత్రందరిద్రంహి ప్రతిష్ఠాంతుకరోతిచేత్॥

తా. గురుశాపమువలనగలిగిన బాధనివృత్తియగుటకు ప్రాయశ్చిత్త మును దెలిపెద విన్నవిని యిట్లనిరు. దరిద్రుడైన బ్రాహ్మణకుమారు నకు ఉపనయన వివాహములను జేసి గృహభూక్షేత్రమునుకల్పించి సుఖ ముగా నుండునట్లు చేసినయెడల, మనములును, మమ్మనములును కని యెడి సుపుత్రునిఁబొంది సంతోషమునొందును.

శుక్రదోషనివారక సేతుస్నాన త్రిశతిషోడశజపాది.

శుక్రసంగతదోషస్య ప్రాయశ్చిత్తముదాహృతం।
సేతుస్నానంచకర్తవ్య మథవాత్రిశతింజపేత్॥
మంత్రంజపేత్షోడశీంవా దశసాహస్రసంఖ్యయా।
దుర్గాపూజాంకృతేసద్యః సుపుత్రంలభతేధ్రువమ్॥

తా. శుక్రునివలనఁగలిగిన దోషము నివృత్తియగుటకు సేతుస్నానము నుగాని, దేవీత్రిశతిజపమునుగాని, అథవా షోడశాక్షరీమంత్రమునుగాని పదివేలు జపించి దుర్గాదేవిని పూజించినయెడల శుక్రదోష నివృత్తియై శీఘ్రముగా సుపుత్రునిఁబొందును సందేహములేదు.

అన్యదోషాణాం తదుక్తశాంతిః.

జ్ఞాత్వైవమన్యదోషాణాం తత్తచ్ఛాంతింసమాచరేత్।
నశ్యంతిసకలాదోషా స్సుపుత్రోలభతేధ్రువమ్॥

తా. ఇదేక్రమమున ఆయాదోషములనెఱింగి తదుక్తశాంతులనాచ రించినయెడల సమస్తదోషనివృత్తియై సత్సంతానముఁగలుగును. నిశ్చ యమని పరమేశ్వరుఁడు పార్వతితోఁబలికెను.

ఇత్యుమామహేశ్వరసంవాదే సంతానదీపికాయాం
బ్రహ్మశాపాది ప్రాయశ్చిత్తవిధిర్నామ త్రయోదశోఽధ్యాయః.

తాత్పర్యసహిత సంతానదీపికా సమాప్తా

దృష్టంకిమపిలోకేస్మి న్ననిర్దోషం ననిర్గుణం।
ఆవృణుధ్వమతోదోషా న్వివృణుధ్వంగుణాన్బుధాః॥